

# నేటిధాత్రి®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY
నిష్పక్షపాత వార్తల నిజరూపం

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

బుధవారం 10-07-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 84 రూ॥ 6.00





₹2K-cr worth TS land went private: Revanth

Demands cancellation of layout permission to Shaikpet land

DC CORRESPONDENT
HYDERABAD, APRIL 18

GHMC commissioner Lokesh Kumar would not...




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888


ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

# బుల్డోజర్లు పేదల మీదికేనా

12లో

## పీర్జాదిగూడ లాంటి కాలనీల లోనేనా...

## చిత్రపురిలో "రోహౌస్"ల మీదకు రావా!

## సర్వే నెంబర్ "327 పైకి" షేక్‌పేట్‌కు వెళ్లవా!

- చిత్రపురిలో పెద్దల బాగోతం.... షేక్ పేటలో రియల్ మాయాజాలం!
- చిత్రపురిలో గద్దల వేషాలు.. షేక్ పేటలో రియల్ మోసాలు!
- "327"లో పైకి" ప్రభుత్వ భూమి అని చెప్పిందే రేవంత్ రెడ్డి.
- మీడియా సమావేశాలు పెట్టి ప్రశ్నించిందే సీఎం. రేవంత్.
- పిసిసి. చీఫ్‌గా వున్నప్పుడు నా చేతిలో అధికారం వుంటే ఆపేస్తానంటివి.
- సీఎం అయ్యాక షేక్ పేట భూమి సంగతి మర్చిపోతివి.
- అప్పుడు తప్పు...ఇప్పుడు ఒప్పు!
- పెద్దలకు గొడుగు...పేదలు దిగదుడుపు!
- చిత్రపురిలో రో హౌస్‌లు.
- షేక్ పేటలో చకచకా అప్పార్టుమెంట్లు.
- ఫిర్జాది గూడలో బుల్డోజర్లు.
- దోల్ల ఇండ్లు కూల్చివేతలు.
- చిత్రపురి మోసాలు పట్టవా!
- షేక్ పేట కబ్జాలు మర్చిపోయారా!
- చిత్రపురి భూమి కార్మికులకే అంటిరి.
- ఆ భూములు కార్మికులకే చెందాలంటిరి.
- ఎన్నికల మ్యానిఫెస్టోలో పెడితిరి.
- కార్మికుల గోడు గాలికొదిలేస్తిరి.
- సినీ పెద్దలు అందులో దూరిరి.
- 14 ఎకరాలు ఆక్రమించుకొనిరి.
- 220 సినీ పెద్దలు కేకను కట్ చేసి పంచుకున్నట్లు పంచుకొనిరి.
- చిత్రపురిలో రో హౌస్ ల పేర పాగా వేసిరి.
- అప్పార్టుమెంట్లు కట్టాల్సిన చోట రో హౌస్ లు కట్టిరి.
- పేద కార్మికులకు దక్కకుండా చేసిరి.
- అక్కడ అప్పార్టుమెంట్లు నిర్మాణం జరుగుతుండె.
- శ్మశానాన్ని కూడా వదలకుండా కబ్జా కావట్టే.
- అమ్మవారి గుడి స్థలం గుటుక్కున మింగవట్టే.
- బోనాలకు కూడా జాగ లేకుండా చేయవట్టే.
- అప్పనంగా కబ్జాలు చేసి అప్పార్టుమెంట్లు కట్టవట్టే.
- "327 పైకి" సర్వే నెంబర్ లో 30 ఎకరాల పార్కుండాలే అంటివి.
- అన్యాక్రాంతమౌతున్నా పట్టించుకోరా!

నేటిధాత్రి ®
TELUGU DAILY
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం

Scan QR to hear and read this news in our Netidhatri

Wednesday 10-7-2024 Page :12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 83 Rs 6.00






# These Are Not 'Babas' Cheaters!

ఎక్స్‌క్లూసివ్ exclusive

- Wrong doing of some 'babas' under the cover of spirituality
- Crazy people run towards 'new' babas!
- Scrambles for the dust of their feet
- Eagerly wait for the ash of cigarettes of babas
- Pretending as spiritualists unethical doings
- In the name of healing, can babas touch the body parts?
- Is it possible for getting pregnancy when babas walks on the bodies of women?
- The remaining of what baba eaten is treating of 'prasadam'!
- Anarchy in the name of spirituality
- Some of them indulging rape on women
- In the name of messenger of god, indulging in wicked acts
- In the name of god appearance cheating the people
- Even some leaders also fell in the trap of these wicked babas
- All the people shows their eagerness for the blessing of babas
- Magic tricks caused them to transform into followers
- Nobody is willing to work hard and wants easy money
- People are reluctant to relinquish their Prejudice
- This weakness became capital for babas
- In the name of god installing 'hundis' to collect monery





HYDERABAD,NETIDHATHRI:

Some people who pretend themselves as babas always used to say something which is not real in nature but focussed to attract people who can be easily fell in their trap. Not all fell in this category but some babas among them with their charismatic and skilful oration power are able to create themselves as centre of attraction. The real spiritualists always try to raise the spiritual spirit along with humanitarian attitude among the people with their inspiring speeches. The duplicate babas always try to find out new ways to deceive the people. These are not confined to one religion but present all religions. The weakness of the people is only their investment. They used to make the people to spend more amounts in the name rituals to perform. The weakness of the poor is their poverty. They always want to find shortcut ways to become rich and immediate relief from their existing troubles. Not only poor but also middle class, upper middle class people always struggle to get rid of their troubles. This weakness of the people is being en-cashed by duplicate babas those enters into their life as solution givers. For this purpose depending on the level of debility of the persons those approach them, these duplicate babas tries to squeeze money from them and finally leaving them on roads. Every step of such babas involves with high cost. In the name of blessings and darshan they used to collect huge amounts from the people and enjoy grandeur life. At the same time they are being worshiped by the people. Really speaking those to render relentless service to the society are eligible for such type worshiping but these duplicate babas are enjoying such reverence from the people.

We never pay our salutations to a doctor when happens to pass by on our way but when we encounter with a person who wear saffron dress automatically we bow our head with great reverence towards him. When the innocence of the people reached to peak stage they never hesitate to take the dust particles of the foot of a baba they have great devotion. If the blessings of a baba shower the enormous wealth in the house of their follower, then our country might have totally filled with rich people. Is this really happening? Well knowing the weakness of the people, now 'women babas' also entered into this field considering it as profitable one. One women baba, used to smoke cigarettes in between her thousands of followers. All those who present there run for colleting the ash that produced from those cigarettes. How astonishing is this? Such incidents make us to fell in dilemma whether to show sympathy against such people innocence or to give punishment. Smoking cigarette is injurious to health and causes cancer. This is well known fact. The cigarette manufacturing companies and doctors are every time saying this to make enlighten the people. Those who treat themselves as spiritualists shall discourage such activities like cigarette smoking. Instead, smoking the cigarettes in front of large number of people who follow their speeches, sent what type of signal to them? Is it real that the cigarette ash that kept on your forehead relieves from the problems? What is the logic behind this belief? Even police also use to give protection to such babas!

Where our system is going on? After crossing certain age a father won't touch his daughter except on the occasions of giving his blessings. These babas in the name of solving the problems used to touch freely all those women who visit them to get remedy. When we come across some uncommon things those may fell us in utter confusion. In one temple when all those women lie down on the floor, the baba whom they have belief, used to walk on their bodies. Here the women fell in total belief that such walk by baba will bless them with children! Really this prejudice creates total astonishment. When we come across the other incident, the people used to fight for the remaining of the food that eaten by a baba whom they believe. Is such eating really gets them rid of their problems? It is very common that the members of a family don't like to share the food that defiled by touching once mouth. Such duplicate babas have been accumulating hundreds of acres of land and enormous wealth and leading a comfortable life. There is no use for the society from such duplicate babas. Unfortunately most of the people are running behind them in the hope of better future that never happens. Really speaking such swamijis are nothing but suffering with some mental disorders. If god appears in the dream of a person, which type of boon he ask? 'O god get rid of me from the difficulties or give me moksha' like boons are generally being asked. In some situations a person may pray god to send to heaven. Instead of wanting all such boons, how it become relevant to become a swamyji?

Birth and death are very common for every living being. Generally a wise person involves in all good actions and wants to reach heaven with the help of virtue accumulated during his life time. Instead of choosing the path lead to self growth, how it is possible to become a baba? Here the fact behind this is, such fraudulent people never experienced the things what they expose in open. If their saying is true they never become baba! Whatever they are showing to the people is just magic not supernatural powers. With such type of showings duplicate babas making their life comfortable and leaving the people to remain with their innocence. Creating 'Shiva lingams', 'ash' like techniques are nothing but part in part of magic. People with their innocence are blindly following them.



The main weakness of the people is, not believing on the importance of time. They never want to earn money with their hard work. They simply attract towards easy earning of money and want to become richest man in one night! This weakness making them to fell as prey of duplicate babas, those ruin them and left over on the roads. Here one fact we must keep in mind. To get rid of this problem people must relinquish the desire to get easy money and learn to go for hard work and earn money. If such attitude develops in the people then automatically duplicate babas disappears from our society.

నిష్పక్షపాతంగా వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY


20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

## 20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్


బుధవారం 10-07-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 84 రూ॥ 6.00





## సీఎం రేవంత్‌తో క్రికెటర్ సిరాజ్ భేటీ

టీమిండియా జెర్సీ బహుకరణ

**హైదరాబాద్, నేటిధాత్రి :**
టీ20 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత భారత క్రికెటర్లకు వారి వారి సొంత నగరాల్లో ఘనం గా స్వాగతం లభిస్తుంది.

7 లో





## సొంత జిల్లాలో సీఎం రేవంత్ పర్యటన

- వివిధ అభివృద్ధి పనుకుల పలు శంకుస్థాపనలు
- 3,680 మహిళా సంఘులకు రూ. 334,02,00,000 మంజూరు
- ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం
- కలెక్టరేట్‌లో మొక్కనాటిన సీఎం రేవంత్

**మహబూబ్‌నగర్, నేటిధాత్రి :**
వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మహబూబ్ నగర్ కలెక్టరేట్ ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొక్కలు నాటారు. జిల్లాలో పలు అభివృద్ధి పనులకు సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. జిల్లాలో మొత్తం 396.09 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగా రూ.353.66 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఎంవిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.10 కోట్లతో బాలికల హాస్టల్ నిర్మాణం, దేవరకద్రలో రూ.6.10కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణం, మహబూబ్ నగర్ రూరల్ లో రూ.3.25 కోట్లతో కెజివిబి భవన నిర్మాణం, గండీడ్ లో రూ.6.20 కోట్లతో కెజివిబి భవన నిర్మాణం,

7 లో



## అంగరంగవైభవంగా ఎల్లమ్మ కళ్యాణోత్సవం

- ప్రత్యేక అలంకరణలో అమ్మవారి దర్శనం
- పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
హైదరాబాద్ బల్కంపేట్ ఎల్లమ్మ కల్యాణం వైభవంగా జరిగింది. .అమ్మవారి కల్యాణానికి ఉదయం నుంచే భక్తులు

7 లో



## కనుకదుర్గమ్మను దర్శించుకున్న తెలంగాణ మంత్రులు

**హైదరాబాద్ , నేటిధాత్రి :**
తెలంగాణ మంత్రులు భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు బెజవాడ ఇంద్రకీలాద్రీపై వేంచేసి ఉన్న కనకదుర్గమ్మను మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ముఖ ద్వారం వద్ద మేళతాళాలతో బాబు దంపతులకు వేదపండితులు స్వాగతం పలికారు. అమ్మవారికి పూజలు చేసిన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం అందజేశారు. అనంతరం అమ్మవారి చిత్రపటం, శేష వస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. కాగా, సోమవారం మంగళగిరిలో నిర్వహించిన దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సభలో మంత్రులు పాల్గొన్నారు.
అంతకు ముందు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలకు రావాలని ఆహ్వానించారు. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనరసింహ, పొన్నం ప్రభాకర్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలను కూడా ఆహ్వానించిన విషయం తెలిసిందే అందులో భాగంగా వేడకలకు హాజరైన మంత్రులు అనంతరం కనుకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు.

## ఆయారాం..గయారాం సంస్కృతి శ్రీకారం చుట్టిందే కాంగ్రెస్



- రాజ్యాంగ ప్రతిని చూపడం కాదు..
- దానిని ఆచరించి గౌరవించాల్సిన బాధ్యత మీదే
- ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ..రాజ్యాంగానికి అపహాస్యం
- తెలంగాణలో ఫిరాయింపులపై సుప్రీం తలుపు తడతాం
- రాహుల్ తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్ నేత కేటీఆర్

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
రాజ్యాంగ ప్రతిని పట్టుకుని మాట్లాడుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్.. రాజ్యాంగ వ్యతిరేక పార్టీ ఫిరాయింపులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బిఆర్ఎస్ ప్రశ్నించింది. తెలంగాణలో నిర్లజ్జగా పార్టీ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నా..రాజ్యాంగ చట్టాలు

7 లో



## ఓయూలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

- విద్యార్థులపై ఇంత దుర్మార్గమా ?
- ఆందోళన చేస్తే అరెస్ట్ చేస్తారా
- ఉస్మానియాను రణరంగంగా మారుస్తున్నారు
- బీఆర్ఎస్వీ నాయకులు అరెస్ట్
- అరెస్టులపై మండిపడ్డ కెటిఆర్

**హైదరాబాద్ , నేటిధాత్రి :** ఉస్మానియా యూనివర్సిటీలో ఉద్రిక్త వాతావరణం కొనసాగుతూనే ఉంది. ఓయూ ఆర్ట్స్ కాలేజీ

7 లో




## మహిళలకు హామీలిచ్చి మోసం చేస్తారా

- ఇందిరా పార్క్ వద్ద మహిళా మోర్చా ధర్నా
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరును విమర్శించిన కిషన్ రెడ్డి

**హైదరాబాద్, నేటిధాత్రి :**
ఇందిరాగాంధీ అధికారంలో ఉన్నప్పుడు కూడా తెలంగాణ మహిళలకు ఇంత అన్యాయం జరగలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని ధర్నాచౌక్ వద్ద భాజపా

7 లో



## ఖమ్మం జిల్లాలో మరో రైతు ఆత్మహత్యాయత్నం


10 రోజుల వ్యవధిలో నాలుగో సంఘటన

**హైదరాబాద్, నేటిధాత్రి :**
కాంగ్రెస్ ప్రజా పాలనలో రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. సాగు సాగక,

7 లో

## భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతా

- పదేళ్లలో 40 వేల కి.మీ. రైల్వే లైన్లను ఎలక్ట్రిఫికేషన్ చేశాం
- పదేళ్లలో జరిగిన అభివృద్ధి కేవలం ట్రైలర్ మాత్రమే
- ఆత్మవిశ్వాసంతో దేశం ముందుకు నడుస్తోంది
- మాస్కోలో ఎన్నారైల సదస్సులో ప్రధాని మోడీ



**మాస్కో, నేటిధాత్రి :**
రాబోయే ఐదేళ్ల పదవీకాలంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మారుస్తామని ప్రధాని మోదీ అన్నారు. గత పదేళ్లలో భారత్ ఎంతగానో పురోభివృద్ధి సాధించిందని అననారు. ఇటీవలే

7 లో

## కలుషితాహారంతో విద్యార్థులకు అస్వస్థత

**మెదక్, నేటిధాత్రి :**
మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ హాస్టల్ లో విద్యార్థులు అస్వస్థకు గురయ్యారు. ఉదయం అల్పాహారం దొడ్డు ఉప్మా తిన్న విద్యార్థులు ఒక్కొక్కరుగా వాంతులు చేసుకున్నారు. దీంతో వెంటనే 20 మంది విద్యార్థులను రామయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు సిబ్బంది.ముగ్గురికి తీవ్రస్వస్థతకు గురి కాగా.. మరో 17 మందికి స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. వీరిని పరీక్షించిన వైద్యులు ఇంటికి పంపించారు. ముగ్గురు విద్యార్థినీలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మరో 20 మంది విద్యార్థులు తమకు కళ్ళు తిరుగుతున్నాయని చెప్పడంతో వారికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు.

## చట్నీలో ఎలుక ఘటనపై మంత్రి ఆగ్రహం

- తక్షణం దర్యాప్తు చేసి నివేది ఇవ్వాలన్న దామోదర
- క్యాంపస్ వంటగదిని పరిశీలించిన అదనపు కలెక్టర్ మాధురి



**సంగారెడ్డి, నేటిధాత్రి :**
చట్నీలో ఎలుక పడిన ఘటనపై తక్షణమే విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని సంగారెడ్డి అదనపు కలెక్టర్, ఆర్డీవో, జిల్లా ఫుడ్ సేఫ్టీ

7 లో

## ఈ తెలంగాణ జిల్లాల్లో రెండురోజులు భారీ వర్షాలు..

హెచ్చరించిన వాతావరణ కేంద్రం



**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణలో రెండురోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. సోమవారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరం మీదుగా ఏర్పడిన ఉపరితల ఆవర్తనం వాయువ్య బంగాళాఖాతాన్ని ఆనుకొని సగటు సముద్రమట్టానికి 3.1 నుంచి 7.6 కిలోమీటర్ల

7 లో






₹2K-cr worth TS land went private: Revanth

Demands cancellation of layout permission to Shaikpet land




# బుల్డోజర్లు పేదల మీదికేనా

## పీర్జాదిగూడ లాంటి కాలనీల లోనేనా...

## చిత్రపురిలో "రోహౌస్"ల మీదకు రావా!

## సర్వే నెంబర్ "327 పైకి"షేక్‌పేట్‌కు వెళ్లవా!



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888





▸▸ చిత్రపురిలో పెద్దల బాగోతం....షేక్ పేటలో రియల్ మాయాజాలం! ▸▸ చిత్రపురిలో గద్దల వేషాలు.. షేక్ పేటలో రియల్ మోసాలు! ▸▸ అప్పుడు తప్పు...ఇప్పుడు ఒప్పు! ▸▸ పెద్దలకు గొడుగు...పేదలు దిగదుడుపు!

▸▸ చిత్రపురిలో రో హౌస్‌లు. ▸▸ షేక్ పేటలో చకచకా అపార్టుమెంట్లు. ▸▸ ఫిర్జాది గూడలో బుల్డోజర్లు. ▸▸ దోళ్ల ఇండ్లు కూల్చివేతలు. ▸▸ చిత్రపురి మోసాలు పట్టవా! ▸▸ షేక్ పేట కబ్జాలు మర్చిపోయారా!

▸▸ చిత్రపురి భూమి కార్మికులకే అంటిరి. ▸▸ ఆ భూములు కార్మికులకే చెందాలంటిరి. ▸▸ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెడితిరి. ▸▸ కార్మికుల గోడు గాలికొదిలేస్తిరి. ▸▸ సినీ పెద్దలు అందులో దూరిరి.

▸▸ 14 ఎకరాలు ఆక్రమించుకొనిరి. ▸▸ 220 సినీ పెద్దలు కేక్‌ను కట్ చేసి పంచుకున్నట్లు పంచుకొనిరి. ▸▸ చిత్రపురిలో రో హౌస్ ల పేర పాగా వేసిరి. ▸▸ అపార్టుమెంట్లు కట్టాల్సిన చోట రో హౌస్ లు కట్టిరి.

▸▸ పేద కార్మికులకు దక్కకుండా చేసిరి. ▸▸ "327 పైకి" ప్రభుత్వ భూమి అని చెప్పిందే రేవంత్ రెడ్డి. ▸▸ మీడియా సమావేశాలు పెట్టి ప్రశ్నించిందే సిఎం. రేవంత్.

▸▸ పిసిసి. చీఫ్‌గా వున్నప్పుడు నా చేతిలో అధికారం వుంటే ఆపేస్తానంటివి. ▸▸ సీఎం అయ్యాక షేక్ పేట భూమి సంగతి మర్చిపోతివి. ▸▸ అక్కడ అపార్టుమెంట్లు నిర్మాణం జరుగుతుండె.

▸▸ శ్మశానాన్ని కూడా వదలకుండా కజ్జా కావట్టే. ▸▸ అమ్మవారి గుడి స్థలం గుటుక్కున మింగవట్టే. ▸▸ బోనాలకు కూడా జాగ లేకుండా చేయవట్టే.

▸▸ అప్పనంగా కబ్జాలు చేసి అపార్టుమెంట్లు కట్టవట్టే. ▸▸ "327 పైకి" సర్వే నెంబర్ లో 30 ఎకరాల పార్కుండాలే అంటివి. ▸▸ అన్యాక్రాంతమౌతున్నా పట్టించుకోరా!

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
10-07-2024 బుధవారం

## మాజీ ఎమ్మెల్యే జయరాములు ఇంటి ముందు మోరి జామ్




వనపర్తి నేటిధాత్రి : వనపర్తి పట్టణంలో 33 వ వార్డులో మాజీ ఎమ్మెల్యే జయరాములు ఇంటి ఎదురుగా సీనియర్ విలేకరి పోలిశెట్టి బాలకృష్ణ ఇంటిదగ్గర మోరి జామ్ అయింది. మురికి నీరు ముందరికి పోవడం లేదని 33 వ వార్డు ప్రజలు ఒక ప్రకటనలో తెలిపారు. వెంటనే మున్సిపల్ కమిషనర్ చైర్మన్ చర్యలు తీసుకొని మురికి కాల్వను శుభ్రం చేయించాలని 33వ వార్డు ప్రజల తరపున కూరగాయల రవి ఒక ప్రకటనలో కోరారు. మురికి నీరు జాము కావడం వల్ల దోమలు ఏర్పడి మలేరియ్ డెంగీ జెరాలు ప్రబలే అవకాశం లు ఉన్నాయ ని ప్రజలు తెలిపారు.

# మావోయిస్టు అగ్రనేత హుస్సేన్ అరెస్ట్..!

## పోలీస్ స్టేషన్ వద్ద హుస్సేన్ కుటుంబ సభ్యుల ఆందోళన..





మావోయిస్టు అగ్రనేత హుస్సేన్ (ఫోటో)

రామకృష్ణాపూర్, నేటిధాత్రి :
మావోయిస్టు అగ్రనేత మహమ్మద్ హుస్సేన్ (74) అలియాస్ సుధాకర్, రమకాంత్ ను రామకృష్ణాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి ,రామకృష్ణాపూర్ పట్టణ ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం....గత రెండు నెలల నుండి మావోయిస్టు బావాజాలాన్ని ప్రజలలోకి తీసుకెళ్లాలనే ఉద్దేశం తో సికాస పునర్నిర్మాణం కొరకు మావోయిస్టుపార్టీ సానుభూతి పరులు కోల్ బెల్ట్ ఏరియాలలో కరపత్రాలు విడుదల చేస్తున్నారని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఆదేశాల మేరకు మంచిర్యాల డిసీపీ ఎగ్గడి బాస్కర్ ఆద్వర్యంలో ప్రత్యేక టీం లు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. కొందరు వ్యక్తులు సికాస పునర్నిర్మాణం కోసం మందమర్రి, రామకృష్ణా



పూర్ పరిసర ప్రాంతాలలో తిరుగుతున్నారన్న సమాచారం మేరకు తమ సిబ్బంది తో రామకృష్ణాపూర్, మందమర్రి ప్రాంతంలో పెట్రోలింగ్ చేయుచుండగా ఆర్కే వన్ మైన్ రోడ్డు ప్రాంతంలో ఒక వ్యక్తి నల్లటి బ్యాగు భుజానికి వేసుకొని కనిపించా దని అతనిని చూసి ఆపడానికి ప్రయత్నం చేయగా అతడు అక్కడినుండి పారిపోతుం డగా అతనిని ఆపి పట్టుకొని అతని వద్ద బ్యాగును చెక్ చేయగా ఆ బ్యాగులో మావోయిస్టుపార్టీ డాక్యుమెంట్స్, మావోయిస్టు వాల్ పోస్టర్స్, కరపత్రాలు బ్యాగులో ఉన్నవని ,వెంటనే అతన్ని విచారించగా తన పేరు మహ్మద్ హుస్సేన్ అలియాస్ సుధాకర్ అలియాస్ రమాకాంత్ మావోయిస్టును అని జమ్మికుంట నివాసస్థుడు అని చెప్పినట్లు తెలిపారు. అనంతరం పంచనామ నిర్వహించీ అతని బ్యాగులో ఉన్నా మావోయిస్టుపార్టీ డాక్యుమెంట్స్, మావోయిస్టు వాల్ పోస్టర్స్, కరపత్రాలు, సెల్ ఫోన్ అతని వద్ద నుండి సీజ్ చేసి ,అతన్ని కస్టడీకి తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. 2020 లో క్యాతనపల్లి కి చెందిన గురజాల రవీందర్ ఇంట్లో సిసి మెంటర్లు వారణాసి సుబ్రహ్మణ్యం, విజయలక్ష్మిలు కొందరితో భేటీ అయినట్లు చెప్పారని, ఆ సమావేశంలో తీర్మానాల కు అనుగుణంగానే హుస్సేన్ కోల్ బెల్ట్ ఏరియాలలో సికాస పునర్నిర్మాణానికి ప్రయత్నిస్తున్నాడని అన్నారు. మహమ్మద్ హుస్సేన్ సికాస పునర్నిర్మానానికి ప్రయత్నిస్తూ తమకు పట్టు పడినట్టు తెలిపారు.

### పోలీస్ స్టేషన్ వద్ద హుస్సేన్ కుటుంబ సభ్యుల ఆందోళన...

హుస్సేన్ అరెస్టు విషయం తెలిసి కుటుంబీకులు, ప్రజా సంఘాల నేతలు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు. జమ్మికుంట లోని తమ ఇంటికి ముగ్గురు వ్యక్తులు అకస్మాత్తుగా వచ్చి హుస్సేన్ ను వాహనంలో ఎక్కించి తీసుకెళ్లారని ఆయన సోదరుడి కుమారుడు రబ్బాని, కోడలు రసూల్ భీ ఆందోళన వ్యక్తం చేశారు. తర్వాత తామే అరెస్టు చేశామని రామకృష్ణాపూర్ పోలీసులు ఫోన్ చేయడంతో పోలీస్ స్టేషన్ కు వచ్చామని, హుస్సేన్ ను చూపించలేదని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధుడిని తీసుకెళ్లి ఏం చేస్తారని ప్రశ్నించారు. మధ్యాహ్నం ప్రెస్‌మీట్ పెట్టి వివరాలు వెల్లడిస్తామని చెప్పిన పోలీసులు.. సాయంత్రం వరకు అరెస్టును ప్రకటించలేదని మండిపడ్డారు. హుస్సేన్‌పై తప్పుడు కేసులు బనాయించారని, ఆయన్ను విడిచిపెట్టాలని డిమాండ్ చేశారు. పౌరహక్కుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాదన కుమారస్వామి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు శీపతి రాజగోపాల్, విరసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా నేతలు ఆందోళనలో పాల్గొన్నారు.

## నేతన్నలు, చేనేతల ప్రాణాలు తీస్తున్న కాంగ్రెస్ సర్కార్

- బతుకమ్మ చీరల పంపిణీ నిలిపివేసే కుట్ర చేస్తున్న సీఎం
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మళ్లీ ఆత్మహత్యలు. ఇప్పటికే 10 మంది నేతన్నల ఆత్మహత్యలు
- ఆనాలోచిత నిర్ణయాలు మాని నేతన్నలు, చేనేతలకు ఉపాధి కల్పించాలిని కేటీఆర్ డిమాండ్



సిరిసిల్ల, నేటిధాత్రి :
కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక నేతన్నలు, చేనేతల పై కక్ష గట్టి వారి ప్రాణాలు తీస్తుందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక నేతన్నలు, చేనేతల ఆత్మహత్యలు నివారించి వారికి ఉపాధి కల్పించే ఉద్దేశంతో బతుకమ్మ చీరల పంపిణీని ప్రారంభించామన్నారు. 7 ఏళ్ల పాటు కొనసాగిన ఈ బతుకమ్మ చీరల ఆర్డర్ల కారణంగా రాష్ట్రంలో చేనేతలు, నేతన్నల ఆత్మహత్యలు ఆగిపోయాయని గుర్తు చేశారు. ఏటా రూ. 350 కోట్ల బడ్జెట్ తో బతుకమ్మ, రంజాన్, క్రిస్ మస్ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కోటి చీరలను పంపిణీ చేసేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బతుకమ్మ చీరల పంపిణీని నిలిపివేయాలని కుట్ర చేస్తుందని కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ సదుద్దేశంతో చేపట్టిన బతుకమ్మ చీరల పంపిణీ కారణంగా పేద మహిళలకు పండుగ పూట ప్రభుత్వ కానుకగా చీర అందేదన్నారు. అదే విధంగా చేనేత కార్మికులు, నేతన్నలు అనుబంధంగా ఎంతో మంది ఉపాధి పొందే వారన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. తమ ప్రభుత్వం మీద కక్షతో నేతన్నలు, చేనేతల ఉసురు తీయవద్దని ట్విట్టర్ వేదికగా ప్రభుత్వాన్ని కోరారు. బతుకమ్మ చీరల ఆర్డర్లు నిలిపివేసిన కారణంగా ఇప్పటికే 10 మంది ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బతుకమ్మ ఆర్డర్లు రద్దు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు ఓ ఆంగ్ల పత్రికలో వచ్చిన ఆర్టికల్ ను ట్విట్టర్‌లో కేటీఆర్ పోస్ట్ చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాలోచిత చర్యలు మాని వెంటనే బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇచ్చి నేతన్నలు, చేనేతలకు ఉపాధి కల్పించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## సర్పాల గురించి విద్యార్థులకు అవగాహన సదస్సు




జైపూర్, నేటిధాత్రి:
మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాల నందు అటవీశాఖ అధికారులు సింగరేణి స్నేక్ సొసైటీ మందమర్రి వారితో కలిసి సర్పాలపై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. మన ప్రాణకోటిలో సర్పాలకు ప్రత్యేక స్థానం ఉందని, పొడవుగా,పొలుసులు కలిగి కాళ్లులేని భూచరలైన సరిసృపాలనీ వీటికి చెవులు ఉండవనీ,ఇప్పటి వరకు సుమారు 2900 జాతులు ఉన్నాయని, పాముల ఆహారం బల్లులు,గుడ్లు,చేపలు, కప్పలు, ఇందులోనే వాటిని తింటాయనీ,జూలై 16 రోజున ప్రపంచ పాముల దినోత్సవం జరుపుకుంటారని స్నేక్ సొసైటీ సభ్యుడు రాజుతెలియజేశారు తెలంగాణలో సాధారణంగా 3 రకాల విషపూరితమైన రక్త పింజర,నాగుపాము,కట్ల పాము సర్పాలు మాత్రమే ఉన్నాయనీ, అదే విధంగా విషం లేని పాములు చేడుగు,పసిరిక పాము,వానా కోయిల,మట్టి పాము, రెండు తలలా పాము,ఎంక కొన్ని రకాలు ఉన్నాయనీ, పాము చారలను బట్టి రంగును బట్టి ఆ పాములు యే జాతికి సంబదించినవి అనేది గుర్తించడం సులువు అవుతుందనీ మరియు తగు జాగ్రత్తలు తీసుకున్నాచో పాము కాటుకు దూరంగా ఉండవచ్చనీ,ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకున్నచో మన ఇంటి మన పరిసరాలకు రావని,పాము కరిచినప్పుడు ఆ ప్రదేశం నందు కట్టు కట్టడం లాంటివి చేయకూడదని,నోటి ద్వారా ఆ ప్రాంతం నుండి రక్తాన్ని స్వీకరించడం వలన ఇద్దరికీ ప్రాణాపాయం ఉంటుందని,ఐస్ గడ్డలు ,కానీ కరెంట్ షాక్ ఇవ్వడం లాంటివి చేయకూడదని వీలైనంత తొందరగా ప్రథమ చికిత్స అనంతరం దగ్గరిలోను హాస్పిటల్‌కి తీసుకువెళ్లినట్టయితే ప్రాణాపాయం నుండి బయటపడవచ్చనీ తెలిపారు. వివిధ రకాల విషపూరిత, విషపూరితం కానీ పాములను ప్రత్యక్షంగా చూపిస్తూ వారికి అవగాహన కల్పించారు. తదుపరి విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలను స్నేక్ సొసైటీ సభ్యులు రాజు ఇచ్చారు . ఈ కార్యక్రమంలో స్నేక్ సొసైటీ సభ్యుడు రాజు, శ్రీనివాస్ అలాగే అటవీశాఖ అధికారులు డిఆర్ఓ ఎస్.సాగరిక, ఎఫ్ఎస్ఓ ఆర్.రాంసింగ్, ఎఫ్ బిఓ అనూష, స్పెషల్ ఆఫీసర్ ఫణిభాల మరియు పాఠశాల ఉపాధ్యాయులు మరియు కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టేకుమట్ల గ్రామపంచాయతీలో ఎంపీడీవో పర్యటన



జైపూర్, నేటిధాత్రి :
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం లోని టేకుమట్ల గ్రామపంచాయతీని సోమవారం రోజున ఎంపీడీవో సత్యానారాయణ గౌడ్ సందర్శించారు. మొబైల్ ఇన్స్పెక్షన్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని అమ్మ ఆదర్శ పాఠశాల ని అలాగే అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులకు సంబంధించిన వసతులను గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలని, నీటి సమస్య లేకుండా చూసుకోవాలని, మరుగుదొడ్డి సమస్యలు, పాఠశాలల భవనానికి మరమ్మత్తులు ఏమైనా అవసరం ఉన్న అధికారులకు తెలియజేయాలని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని సూచించారు. అలాగే మిషన్ భగీరథ పైప్ లైన్ లను, వాటర్ ట్యాంక్ ను, డ్రైనేజ్ వ్యవస్థను పరిశీలించి వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని మరమ్మత్తులు అవసరమైన చోట వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసుకోవాలని, నీరు వృధా కాకుండా చూసుకోవాలని, మురికి నీరు నిలువలు లేకుండా జాగ్రత్తలు వహించాలని తెలిపారు. సెగ్రిగేషన్ షెడ్ ను పరిశీలించి తడి చెత్తని పొడి చెత్తను వేడివేరుగా నిలువ చేస్తూ ఉండాలని,ప్లాస్టిక్ వ్యర్థాలుగాని,కలుపు మొక్కలు, చెత్త చెదరం ఏవి కూడా రోడ్లపై ఉండకూడదని, పారిశుద్ధ పనులను నిర్లక్ష్యం చేయకుండా జరిపించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. సింగరేణి క్యాంటీన్ కూడా సందర్శించి పలు సూచనలు చేశారు. పల్లె ప్రకృతి వనంలో మొక్కలను జాగ్రత్తగా కాపాడాలని ప్రతిరోజు నీరు పోస్తూ, సేంద్రియ ఎరువులను ఉపయోగించి వృద్ధి చెందేలా చూడాలని తెలియజేశారు. అనంతరం పంచాయతీ రికార్డులను తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ గౌడ్,ఎంపీఓ, ఏ ఈ ఆర్డబ్ల్యూఎస్, గ్రామపంచాయతీ కార్యదర్శి, పారిశుద్ధ్య కార్మికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వచేసిన రేషన్ బియ్యం పట్టివేత



మంగపేట, నేటిధాత్రి :
కమలాపురం గ్రామంలో ఒక ఇంట్లో రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ చేస్తున్నారు అని నమ్మదగిన ముందస్తు సమాచారం ప్రకారం మంగపేట మండల గిర్దవార్ శ్రీనివాస్ ఆ ఇంటిలో తనిఖీ చెయ్యగా అక్రమం గా నిల్వ చేసిన 28 బస్తాల (మూటలతో కలిపి) రేషన్ బియ్యాన్ని పట్టుకోవడం జరిగింది. ఈ బియ్యం 7 క్వింటాల్ 13 కేజీ లు కలవు. ఈ రేషన్ బియ్యాన్ని ఏండి యాకుబ్ తండ్రి ఖాజీ ఇంటి నెం 4-74/2 నందు అక్రమంగా నిల్వ చేసినారు. ఈ దొరికిన రేషన్ బియ్యాన్ని పంచనామా చేసి కమలాపురం లో రెషన్ డీలర్ షాప్ లో అప్పగించడం జరిగింది.


## మృతుని కుటుంబానికి పరామర్శ



నాగర్ కర్నూల్ జిల్లా, నేటిధాత్రి :
కుటుంబంలో ప్రమాదవశాత్తు కుమారుడు మృతి చెందడం తీవ్ర మనోవేదనకు గురికావడం జరుగుతుందని కానీ మనోధైర్యం కోల్పోకుండా ఇతర కార్యక్రమాలపై దృష్టి సాధించాలని స్థానిక ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అన్నారు మండల పరిధిలోని పాలెం గ్రామానికి చెందిన గోవిందు శేఖర్ కుమారుడు నాని ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు ఆయన కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ కుమారుడిని తలుచుకుంటూ కుంగిపోకుండా ఆరోగ్యం పై దృష్టి సారించాలని మనోవేదన నుండి త్వరగా కోలుకోవాలని కోరారు కుమారుడి మృతి శేఖర్ కుటుంబానికి తీరని లోటు అని అన్నారు.

## బొగ్గు బ్లాకుల వేలం వేయడం విరమించుకోవాలి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్




భూపాలపల్లి, నేటిధాత్రి :
కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకులను కార్పొరేట్ కంపెనీలకు వేలం వేయకుండా సింగరేణి సంస్థకే కేటాయించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజూ సతీష్ డిమాండ్ చేశారు. శనివారం కేంద్ర ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనుల వేలం వేయడాన్ని నిరసిస్తూఏఐటీయూసీ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిఎం కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ దీక్షలను ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్ , మాతంగి రామచందర్ ముఖ్యఅతిథిగా హాజరై దీక్షా శిబిరంలో కార్మికులకు దండాలు వేసి దీక్షలను ప్రారంభించారు. 3 వ రోజులో భాగంగా భూపాలపల్లి ఏరియా కేటీకే 5ఇంక్లైన్ ఫిట్ కమిటీ నాయకులు కార్మికులు దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాతరాజు సతీష్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం జాతీయ సంపదలైన బొగ్గు బొగ్గు బ్లాకులను కార్పోరేట్ కంపెనీలకు వేలం వేయడానికి నిర్ణయించిందని అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రం నుండి శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ ను కూడా వేలం వేయడం జరుగుతుందని, శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ ను సింగరేణి సంస్థకే కేటాయించాలని కోరారు. సింగరేణి కార్మికులంతా ప్రత్యక్షంగా పరోక్షంగా వేలమంది ఉపాధి పొందుతున్నారని ఈ సంస్థ ద్వారా వేలాది కోట్ల రూపాయలు కార్మికులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు టాక్సీ కడుతున్నారని అన్నారు. అలాంటి సంస్థను ప్రైవేటు వ్యక్తులకు వేలం వేయడం వల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి నష్టం జరుగుతుందని, సింగరేణి సంస్థ వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ఆదాయం చేకూరుతుందని వెంటనే కేంద్ర ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకొని శ్రావణ పెల్లి బొగ్గు బ్లాకును సింగరేణికే కేటాయించాలని కోరారు. మన రాష్ట్రానికి అవసరమైన కరెంటు ఉత్పత్తి చేయడం కోసం బొగ్గు ఉత్పత్తిని ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకోవడం జరుగుతుందని,ఈనెల 12 వరకు ఈ రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని అన్నారు. ప్రభుత్వం దిగివచ్చేంత వరకు కార్మిక సంఘాలు రాజకీయ పార్టీలు కలసి వచ్చి మన సింగరేణి సంస్థను మనమే రక్షించుకోవాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలొ ఫిట్ సెక్రెటరీ దోర్నాల తిరుపతి , వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ నారాయణ మూర్తి, మల్లికార్జున రావు, అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు రాజేందర్, నాగేంద్ర బాబు, సత్తి, కుమార్, కొండపల్లి శ్రీనివాస్, మైనింగ్ స్టాఫ్ ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి,అఖిల్,తిరుపతి రెడ్డి,ఎలక్ట్రికల్ ఫార్మెన్ రవీందర్,టెంపుల్ కమిటీ చైర్మన్ రాయమల్లు, తిరుపతి, రాంచదర్, శ్రీనివాస్, సదయ్య, అరుణ్,శ్యామ్,కూరపాటి శ్రీనివాస్, సధాకర్, ప్రవీణ్, నరేష్, రఘు, నవీన్,ప్రేమ్, శ్రీధర్, రామకృష్ణ, రఘునాథ్, రమేష్ రెడ్డి, చందు, నర్సయ్య, శ్రీనివాస్, క్రాంతి, రాంకుమార్, సాయి శివరాం,తదితరులు పాల్గొన్నారు.

## అడవిలో చిక్కుకున్న గ్రామస్తులను కాపాడిన పోలీసు, రెవెన్యూ సిబ్బంది



మంగపేట, నేటిధాత్రి :
సోమవారం సాయంత్రం ఆకస్మికంగా కురిసిన వర్షం కారణంగా ఎర్ర వాగు నీటిమట్టం ఒక్కసారిగా పెరగడంతో మంగపేట మండలం కమలపురం గ్రామానికి చెందిన దినేష్, రెసెన్ అనే ఇద్దరు వ్యక్తులు అడవిలో చిక్కుకోవడంతో ,సమాచారం తెలుసుకున్న ఏటూరునాగారం సీఐ, పోలీసు సిబ్బంది, రెవెన్యూ, పంచాయతీ, సిబ్బంది స్థానిక గ్రామస్తులు వారిని రక్షించి సురక్షితంగా ఇంటికి చేర్చారు.

## వైయస్సార్ ఆశయ సాధనకు కృషి చేస్తాం

### కాంగ్రెస్ నేతలు శేరి సతీష్ రెడ్డి



కూకట్పల్లి, నేటిధాత్రి :
దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరు పొందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని టెంపుల్ బస్ స్టాప్లో కూక ట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి వైయస్సార్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా బస్ స్టాప్‌లో గల వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మా ధవరం కృష్ణారా వు,కూకట్ పల్లి కాంగ్రెస్ నాయకులు బండి రమేష్,టి పి సి సి అధికార ప్రతిని ధి డాక్టర్ సత్యం శ్రీరం గం,గాలి బాలాజీ, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు,మున్సిపల్ మాజీ చైర్మన్ ఎం లక్ష్మయ్య, వైఎస్ అభిమాన సంఘం నాయకులు వైయస్సార్ అభిమాన సంఘం నాయకులు శివారెడ్డి,నారా యణరెడ్డి,కటిక రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,చల్లా మధుసూదన్ రెడ్డి, ఐస్ క్రీమ్ వెంకటరెడ్డి, అరవింద్ రెడ్డి, బి ఎల్ ఎన్ రెడ్డి జగదీశ్వర్ రెడ్డి, జయ చంద్ర రెడ్డి, ఉపేందర్ రెడ్డి, చెన్నారెడ్డి, విష్ణువర్ధ న్ రెడ్డి,రమేష్‌ల సారధ్యంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా పలువురు రాజకీయ ప్రముఖులు పార్టీలకతీతంగా హాజరై దివంగత ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి సం క్షేమ పథకాల పనితీరు ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు చేసిన సేవలు గురించి కొన్ని ఆదారు సిద్ధాంతం ప్రకారం కాంగ్రెస్ పార్టీ లో కొనసాగిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన పరిపాలనలో ఎన్నో సమూల మైన మార్పులు తీసుకువచ్చారని గుర్తు చేశారు వైఎస్ఆర్ ఆశించిన ఆశయ సాధన కోసం కలిసికట్టుగా కృషి చే యాలని ఈ సందర్భంగా ప్రముఖులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వేలాది మందికి అన్న దాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు ఫణీంద్ర వ్యాఖ్యాతగా వ్యవహరించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూప తిరెడ్డి, సంజీవరావు,మేకల మైఖే ల్, సునీల్ యాదవ్, మేకల మైఖేల్,తమ్మినే ని ప్రవీణ్, అబ్దుల్ బాకీ, పొడుగు అప్పా రావు, పిడికిటి గోపాల్ చౌదరి,బొత్స మల్లేశ్వర రావు,మణి తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ పాఠశాలలో 5 వ తరగతి ప్రవేశాలపై విచారణ చేపట్టాలి

### సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్



భూపాలపల్లి, నేటిధాత్రి :
జిల్లా కేంద్రంలో నీ మైనారిటీ పాఠశాలలో 5 వ తరగతి ప్రవేశాలపై విచారణ చేపట్టాలి. సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు అనంతరం వారు మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మైనారిటీ పాఠశాల ఐదో తరగతి విద్యార్థుల అడ్మిషన్ లో అవకతవకలు జరిగినట్టు అనుమానాలు ఉన్నాయి అని వివిధ రిజర్వేషన్ కేటగిరి ప్రకారం కాకుండా అక్రమంగా ,ప్రకటన లు లేకుండా ప్రిన్సిపాల్ ఇష్టం ఐనా రీతి లో అడ్మిషన్ లు చేపట్టింది. కావున అడ్మిషన్ ప్రక్రియ నీ అక్రమంగా అడ్మిషన్ పొందిన విద్యార్థుల పై వసతుల పై ,పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని కోరుతున్నాం లేదంటే ఆందోళన కార్యక్రమం చేపడుతము అని హెచ్చరిస్తున్నా.

## దివంగత రామోజీరావు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న జర్నలిస్టులు



వనపర్తి, నేటిధాత్రి :
ఈనాడు దినపత్రిక గ్రూప్స్ అధినేత దివంగత రామోజీరావు చిత్రపటానికి తరుని ఫంక్షన్ హాలులో టి యు డబ్ల్యూ జే ఐ జేయు నాయకులు నివాళులు అర్పించారు . సీనియర్ జర్నలిస్టులు ఊ షన్న పౌర్ణ రెడ్డి కె ప్రశాంత్ జి మదుగౌడ్ బోలమోని రమేష్ డి మాధవరావు కల్వరాల రాజేందర్ ఐజేయు పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి లక్ష్మణ్ దినేష్ డి మన్యం ఎలక్ట్రానిక్ మీడియా పత్రికల విలేకరులు పాల్గొన్నారు . అనంతరం టి యు డబ్ల్యూ జే రాష్ట్ర కార్యదర్శిగా నియామకమైన మధు గౌడ్ ను విలేకరులు ఘనంగా సన్మానించారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
10-07-2024 బుధవారం

## ఇనగాలకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**పరకాల, నేటిధాత్రి :**
కాకతీయ పట్టణాభివృద్ధి డెవలప్మెంట్ (కుడా)చైర్మన్ గా ఇనగాల వెంకటరామ్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన శుభ సందర్భంగా హనుమకొండ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియ జేసిన ఉమ్మడి పరకాల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొచ్చు జెమిని,కోడెపాక



రాజన్న,మడికొండ సంపత్, ఏకు సారంగపాణిలు తదితరులు పాల్గొన్నారు.




# వాన పడుతుందని విద్యార్థులను ముందుగానే పంపేశారు

▶▶ చంద్రయ్యపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సిబ్బంది నిర్వాకం.

▶▶ మారుమూల గ్రామం కావడమే పాపమా..

**నర్సంపేట, నేటిధాత్రి :**
నర్సంపేట మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు వర్షం గండంగా మారింది. మంగళవారం మధ్యాహ్నం నుండి ఒక్కో చినుకు మాత్రమే గ్రామంలో పడుతున్నది. కానీ పాఠశాల సిబ్బంది మాత్రం వర్షం పడుతుందనే కారణంతో పాఠశాల నుండి సుమారు ఒక గంట సమయం ముందుగానే విద్యార్థులను ముందుగానే వారి వారి ఇండ్లల్లోకి పంపించేశారు. ప్రభుత్వ పాఠశాలలను రక్షించాలని ఉద్దేశంతో అలాగే ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని రాష్ట్ర ప్రభుత్వం తెలుపుతున్నప్పటికీ కొన్ని పాఠశాలల్లో బోధన పట్ల నమ్మకం లేని తల్లిదండ్రులు ఇప్పటికే ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో నిరుపేద కుటుంబాలు ప్రైవేట్ పాఠశాలలకు పంపించలేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఉన్నత విద్య అందుతుందని పంపుతున్నారు. కానీ వారి నమ్మకాన్ని ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ నిరుపేద విద్యార్థుల విద్య పట్ల బురద చల్లుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఇందుకు ఉదాహరణ చంద్రయ్యపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల నిదర్శనం. ఇప్పటికే ఈ పాఠశాల మన ఊరు మనబడి కార్యక్రమంలో అభివృద్ధి జరిగింది. కానీ ఆ పాఠశాల వ్యవస్థలో ఉందని వర్షం బాగా పడుతుందని కుంటు సాకుతో ప్రధానోపాధ్యాయుడు రఘునాయక్ విద్యార్థులను మధ్యాహ్నం 3-30 గంటలకే పంపించేశారు.



**వర్షం బాగా కొడుతుంది, భవనం శిబిరా వ్యవస్థలో ఉంది...**

**పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రఘునాయక్ వివరణ :**

చంద్రయ్యపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులను సమయానికంటే ఒక గంట ముందుగానే వారి వారి పిల్లలకు పంపించి పాఠశాలలను మూతవేశారు. అటగా వెళుతున్న నేటి ధాత్రి ప్రతినిధికి జరిగిన విషయం కంటపడటంతో విద్యార్థులను మందలించగా వర్షం కొడుతు ందని సార్లు మమ్మల్ని ఇంటికి పంపేశారు అని విద్యార్థులు తెలిపారు. ఈ విషయం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివరణ కోరగా గ్రామంలో వర్షం బాగా పడుతుంది. భవనం శిథిలా వ్యవస్థలో ఉన్నది. అందుకే పిల్లల్ని పంపించేశాము. రేపటి నుండి సమయపాలన పాటిస్తూ పిల్లల్ని పంపిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు తల్లిదండ్రులు మాట్లాడుతూ చంద్రయ్య పల్లి గ్రామంలో సాయంత్రం 5 గంటల వరకు కూడా వర్షం పడలేదని తెలిపారు. పాఠశాలలో విధులు నిర్వహించే ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా సెల్ ఫోన్లతో కాలయాపన చేస్తూ మా విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మా గ్రామం మండలానికి చివరి మారుమూల గ్రామం కావడంతో మండల జిల్లా విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం మా పాఠశాలకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని వారు కోరారు.

## మిల్స్ కాలనీ పోలీసుల ఔదార్యం

**మానవత్వం చాటుకున్న మిల్స్ కాలనీ ఎస్ఐలు చందర్, శ్రీకాంత్**


**నేటిధాత్రి, వరంగల్ :**
వరంగల్ లేబర్ కాలనీలో నివాసం ఉంటున్న కుటుంబం (స్వప్న-చరణ్ దంపతులు) ఆత్మహత్య చేసుకున్న సంఘటన విషయం తెలిసిన వెంటనే.., ఘటనా స్థలానికి చేరుకున్న మిల్స్ కాలనీ ఎస్ ఐ లు చందర్, శ్రీకాంత్. చనిపోయిన వారికి అండగా ఎవరు లేరని తెలియగానే, ఆ కుటుంబానికి, అనాధలైన వారి పిల్లలకి తోడుగా మానవతా దృక్పథంతో వెంటనే ముందుకు వచ్చి తమవంతుగా ఆర్థిక సాయం చేసిన మిల్స్ కాలనీ ఎస్ఐ లు చందర్, శ్రీకాంత్. పోలీసుల సహాయంతో వెంటనే స్థానిక నాయకులు



వస్కుల బాబు, గద్దమీది రాజేష్, కాలనీవాసులు కూడా సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు.. మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ల ఔదార్యాన్ని స్థానికులు కొనియాడారు. ఆత్మహత్యకు సంబందించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

## లేబర్ కాలనీలో దంపతుల ఆత్మహత్య

**నేటిధాత్రి, వరంగల్ తూర్పు :**
వరంగల్ తూర్పు, లేబర్ కాలనీలో నివాసం ఉండే స్వప్న చరణ్ అనే దంపతులు వారి ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన లేబర్ కాలనీలో కలకలం రేపింది. ఆత్మహత్య చేసుకున్న దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్యకు సంబందించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మిల్స్ కాలనీ సీఐ మల్లయ్య, ఎస్ఐ చందర్, శ్రీకాంత్ లు తక్షణమే స్పందించి, మృతుల పిల్లలకు 15వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడమే కాకుండా, వారి బాగోగులను సైతం చూసుకుంటూ పిల్లలు ఎంతవరకు చదువుకోవాలనుకున్నా కూడా, వారిని చదివిస్తానని భరోసా ఇచ్చిన మిల్స్ కాలనీ సీఐ.. పోలీస్ అధికారుల్లో కూడా మానవత్వం ఉంటుంది అని మిల్స్ కాలనీ



పోలీసులు నిరూపించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన సీఐ మల్లయ్య

**నేటిధాత్రి, వరంగల్ తూర్పు :**
లేబర్ కాలనీలో జరిగిన సంఘటన పైన, మిల్స్ కాలనీ ఎస్ఐలు వేసిన మొదటి అడుగుకి.. పోలీసుల ఔదార్యం అంటూ వచ్చిన వార్త చూసి,.. వరంగల్ పోస్ట్ మార్టం వద్దకు వచ్చిన మిల్స్ కాలనీ సీఐ మల్లయ్య, స్పందించి చిన్నారులకు తనవంతుగా 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేసి పోలీస్ అధికారుల్లో కూడా మానవత్వం ఉంటుంది అని నిరూపించారు.



## రైతులను మోసగించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**రైతుల సమస్యలపై ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేత**

**శాయంపేట, నేటిధాత్రి:**
శాయంపేట మండలకేంద్రంలో భారతీయ జనతాపార్టీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కానుగులనాగరాజు ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిసాన్ మోర్చా మండల ఇంచార్జ్ పడాల మధుకర్ పాల్గొని మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా కమిటీల పేరుతో కాలయాపన చేయడానికి బిజెపి కిసాన్ మోర్చా తీవ్రంగా ఖండిస్తుంది. ప్రధానంగా ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులు పైబడిన రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పేరుతో ఇచ్చిన హామీని నెరవేర్చలేక పోవడం దురదృష్టకరం. మేనిఫెస్టోలో రెండు లక్షల రూపాయలు, వ్యవసాయ రుణమాఫీ చెయ్యాలి రైతు భరోసా కింద ఎకరానికి 15 వేల రూపాయలు సహాయాన్ని అందించాలి ఎన్నికల సమయంలో




చెప్పిన విధంగా కౌలు రైతులకు కూడా 15000 రూపాయలు ఆర్థిక సాయం అందించాలి. ఇది చేయక కాలయాపన చేస్తున్న ప్రభుత్వం. తెలంగాణలో కూడా ప్రధానమంత్రి పంటల బీమా యోజన వెంటనే అమలు చేయాలి. ఈ కార్యక్రమంలో పెద్ది కిషన్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ సీనియర్ నాయకుడు దేవరాజ్, బూత్ అధ్యక్షులు నవీన్, చంద్రమౌళి, రాజశేఖర్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కు రైతుల పక్షాన బీజేపీ కిసాన్ మోర్చా నాయకుల వినతిపత్రం

➤ ఎన్నికలముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం భాధాకరం

➤ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుంది

**పరకాల, నేటిధాత్రి :**
రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు అర్చన హామీలను అమలు చేయకుండా కమిటీల పేరుతో లయాపన చేయడాన్ని బీజేపీ కిసాన్ మోర్చా తీవ్రంగా నిరసిస్తున్నదని బీజేపీ నాయకులు విమర్శించారు. ఇది యావత్ తెలంగాణలో రైతులను మోసం చేయడమేనని బి కిసాన్ మోర్చా భావిస్తున్నదని ప్రధానంగా ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులుపై బడినా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పేరుతో ఇచ్చిన నామీని నెరవేర్చలేక పోవడం దురదృష్టకరమని మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా కాకుండా సబ్ కమిటీలు అభిప్రాయాల పేరుతో కాలయాపన చేయడం విడ్డూరమని ఇక రెండు లక్షల రూపాయల వ్యవసాయ రుణ మాఫీ పథకం విషయంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 200 రోజులు గడుస్తున్నా ఈ ప్రభుత్వం ఇంకా రైతులను గందరగోళ



పరుస్తూనే ఉంది. రుణమాఫీ కాని కారణంగా బ్యాంకుల్లో రైతులు అపదాదుల్లా తలవంచుకోవాల్సి వస్తున్నది. ఇక కౌలు రైతులకు వ్యవసాయ కూలీలకు అందిస్తామన్న ఆర్థిక తోడ్పాటు విషయంలో ఈ ప్రభుత్వం ఇంకా నోరు మెదపకపోవడం దుర్మార్గమని గత బిఆర్ఎస్ ప్రభుత్వం పంటల బీమా ఆమెలు చేయకుండా రైతులను ఇబ్బందుల పాలు చేసిందని తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సమగ్ర పంటల బీమా పథకాన్ని అనులు చేస్తామని గొప్పలు చెప్పిన రాష్ట్ర సర్కారు నేటికీ ఆదిశగా కార్యాచరణ చేయకపోవడం శోచనీయమని బిజెపి కిసాన్ మోర్చా రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో రైతులకు విషయంలో ఇచ్చిన అన్ని హామీల ను ఇటువంటి ఆంక్షలు లేకుండా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నదని లేనిచో రైతులను సంఘటిత పరిచి ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని బీజేపీ,పట్టణ అధ్యక్షులు మార్తా బిక్షపతి,రూరల్ మండల్ అధ్యక్షులు ముస్కె దేవేందర్ రైతుల పక్షాన ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నమని అన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కౌన్సిలర్ స్టడి మెటీరియల్స్ పంపిణీ

**9 వ వార్డు కౌన్సిలర్ రాయిడి కీర్తి దుశ్యంత్ రెడ్డి.**

**నర్సంపేట, నేటిధాత్రి :**
నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని సంజయ్ గాంధీ నగర్ కాలనిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 9 వ వార్డు కౌన్సిలర్ రాయిడి కీర్తి దుశ్యంత్ రెడ్డి స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు విద్యనభ్యసింస్తుంటారని వారికి సహాయం చేస్తూ ప్రోత్సయించాలనే ఉద్దేశ్యంతో పంపిణీ చేసినట్లు తెలిపారు. వారికి ఉపయోగపడే పరీక్ష పాడ్స్, జామెట్రీ బాక్స్ ,పెన్సిల్ బాక్స్ , క్రేయాన్స్ ( కలర్ పెన్సిల్స్), స్కేల్స్ ,పెన్స్ మొదలగు మెటీరియల్స్ ,అలాగే స్థానిక రిపోర్టర్ బుర్ర వేణుగౌడ్ పిల్లలకు పుస్తకాలు అందిచడం జరిగిందన్నారు. గతంలో చిన్నారులకు ప్లేట్స్,చైర్స్ బహుకరించినట్లు తెలిపారు. భవిష్యత్ లో మరిన్ని సహాయ సహకారు అందిస్తామని చెప్పారు. అనంతరం పాఠశాలకు బదిలీపై నూతనంగా వచ్చిన స్కూల్ హెడ్ మాస్టర్ కేశవరెడ్డిని కౌన్సిలర్ రాయిడి కీర్తి దుశ్యంత్ రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్,వార్డు ముఖ్యులు గొడిశాల గిరినాథ్ , వలుస సత్యనారాయణ , మొద్దు వేణు,యుగేందర్,గొడిశాల అనిల్,రమేష్ ,కొలువుల ప్రవీణ్ , జహీరా బేగం పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు

**రామయంపేట (మెదక్), నేటిధాత్రి :**
అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ రామాయంపేట శాఖ ఆధ్వర్యంలో ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ మరియు జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు ర్యాలీతో ఘనంగా నిర్వహించారు అనంతరం స్వామి వివేకానంద విగ్రహం వద్ద జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారి ప్రశాంత్ మాట్లాడుతూ" కేవలం 5 మందితో మొదలై జాతీయవాద భావాలతో విద్యార్థుల సమస్యలపైన నిరంతరం పోరాటం చేస్తూ ఈ రోజు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా ఆవిర్భవించిన "అఖిల భారతీయ విద్యార్థి పరిషత్" 76వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. జ్ఞానం! శీలం!! ఏకత!!!... పరిషత్ ప్రత్యేక.. అంటూ క్షణం క్షణం మా కణం కణం... భారతమాతకే సమర్పణం... జనంలోని జ్యోతులం... జాతికొరకు వెలుగుదాం... అంటూ దేశంలో విద్యార్థి సమస్యలే కాకుండా, విపత్తులు సంబవించినప్పుడు కూడా ముందుంటూ దేశ పునరనిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్న ఏకైక విద్యార్థి సంస్థ "అఖిల భారతీయ విద్యార్థి పరిషత్". అలాగే విద్యార్థి



పరిషత్ ఆవిర్భావం రోజునే జాతీయ విద్యార్థి దినోత్సవంగా జరుపుకుంటాం. పూర్వ, ప్రస్తుత విద్యార్థి పరిషత్ సభ్యులకు జాతీయవాద విద్యార్థి కుటుంబసభ్యులకు 76వ "అఖిల భారతీయ విద్యార్థి పరిషత్" ఆవిర్భావ దినోత్సవం మరియు "జాతీయ విద్యార్థి దినోత్సవ" శుభాకాంక్షలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి ప్రణయ్ సంపత్ కార్యకర్తలు వంశీ మధు దీక్షిత్ మహేష్ భాను సతీష్ దేవదాస్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మహిళా సర్పంచ్‌ను మోసం చేసిన వ్యక్తిపై కేసునమోదు చేయాలి

**మోకుదెబ్బ కార్యదర్శి కవిత గౌడ్ డిమాండ్.**

**నర్సంపేట, నేటిధాత్రి :**
వరంగల్ జిల్లా కరీమాబాద్ లో తన భర్త ఆస్తివాటా ఇప్పిస్తానని మాజీ మహిళా సర్పంచ్ ను మోసం చేసిన మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి అనుబంధ మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి అనంతుల కవిత రమేష్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంగెం మండలం కాపులకనపర్తి గ్రామ సర్పంచ్ గా తోటకూరి చక్రపాణి గౌడ్ రెండో భార్య లక్ష్మి గౌడ్ 2015 నుంచి 2019 వరకు పని చేసింది. తన భర్త చక్రపాణి గౌడ్ 2018 జూన్ 10 న మరణించాడు. చక్రపాణి గౌడ్ మొదటి భార్య కుమారుడు తన భర్త నుంచి రావాల్సిన వాటా ఇవ్వకుండా ఇంటి నుంచి లక్ష్మిని వెళ్ళగొట్టారు. తన కూతురుని తీసుకొని లక్ష్మి కుటుంబ పోషణ కోసం హన్మకొండకు వెళ్ళింది. తన భర్త నుంచి రావాల్సిన ఆస్తి వాటా కోసం కాపుల కనపర్తికి చెందిన జంగిలి రాజు, కరీమాబాద్ కు చెందిన బండి సుభాస్ అనే వ్యక్తిని పరిచయం చేశాడు. బండి సుభాస్ కు ఖర్చుల నిమిత్తం మొదటిసారి 2 లక్షలు, ఇటీవల 4.5 లక్షలు, ఆరు లక్షలు, బంగారం, వెండి ఆభరణాలు తీసుకొని మొహం చాటేశాడని పేర్కొన్నారు. సుభాస్ ను నిలదీసి అడిగితే ఎవరికీ చెప్పు కుంటావో, చెప్పుకపో అని అలాగే నీ కూతురిని చంపేస్తానని బేది రిస్తున్నాడని బాధితురాలు తెలిపిందన్నారు. తనను మోసం



చేసిన బండి సుభాస్ పట్ల రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ, వరంగల్ సీపీ. అంబర్ కిషోర్ ను వేడుకున్నదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి లక్ష్మి గౌడ్ ను మోసం చేసిన సుభాస్ పై కేసు నమోదు చేసి శిక్షించాలని న్యాయం చేయాలని కవిత రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

# గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

➤ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ - శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

➤ త్వరలోనే మహిళలకు మీసేవ పౌల్ట్రీ, డైరీ వ్యాపారాలు ఏర్పాటుకు ప్రోత్సాహం అందించనున్నా ప్రభుత్వం

➤ ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన మంత్రి

**ములుగు జిల్లా, నేటిధాత్రి :**
ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు పొరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.లతో కలిసి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ - శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ములుగు జిల్లాలో కలెక్టరేట్, ఏరియ ఆసుపత్రి, ఐటిడిఏ, రామప్ప దేవాలయం ఆవరణంలలో మొత్తం నాలుగు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయనున్నామని అందులో భాగంగా కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన జిల్లాలో మొదటి ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారం భించామని పేర్కొన్నారు రాష్ట్రంలో ఉన్నా మహిళలకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో ఈ సంవత్సరం 20 వేల కోట్ల రూపాయలు రుణాలు బ్యాంక్ లీకేజీ ద్వారా అందించడం జరుగుతుందని, రద్దీ ఎక్కువగా



క్యాంటీన్లు దేశానికే ఒక బ్రాండ్ గా నిలవాలని , స్థానిక వనరులు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఉండే ప్రాంతాలలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లను ప్రారంభించడం జరుగుతుందని నూతనమైన ఆహార పదార్థాలతో క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే మహిళలు మి సేవ కేంద్రాలు ఈవెంట్ మేనేజ్మెంట్, డైరీ ఫాంలు సోలార్ లైట్స్ అదేవిధంగా 60 లక్షల పాఠశాల ఏక రూప దుస్తులను మహిళా సంఘాల ద్వారా కుట్టించామని పేర్కొన్నారు మహిళా శక్తి క్యాంటీన్ లలో ఆహారం అమ్మ చేతి వంటల ఉండాలని నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. మహిళా శక్తి



మహిళా శక్తి బిజినెస్ మోడల్స్ ను త్వరలోనే రూపొందిస్తామని, రానున్న ఐదు సంవత్సరాలలో మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు అందించడంతో పాటు మీసేవ, పౌల్ట్రీ, డైరీ వ్యాపారాలు, క్యాంటీన్ల ఏర్పాటు కు అన్ని రకాల ప్రోత్సాహకాలు ప్రభుత్వం అందించడంతోపాటు వడ్డీ లేని రుణ సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి. శ్రీజ, మహేందర్ జి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, జిల్లా అధికారులు, ప్రియదర్శిని మహిళా పొదుపు సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# సొంత జిల్లాలో సీఎం రేవంత్ పర్యటన

**మహబూబ్‌నగర్, నేటిధాత్రి :**
వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మహబూబ్ నగర్ కలెక్టరేట్ ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొక్కలు నాటారు. జిల్లాలో పలు అభివృద్ధి పనులకు సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. జిల్లాలో మొత్తం 396.09 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగా రూ.353.66 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఎంవిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.10 కోట్లతో బాలికల హాస్టల్ నిర్మాణం, దేవరకద్రలో రూ.6.10కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణం, మహబూబ్ నగర్ రూరల్ లో రూ.3.25 కోట్లతో కెజివిబి భవన నిర్మాణం, గండీడ్ లో రూ.6.20 కోట్లతో కెజివిబి భవన నిర్మాణం, పాలమూరు యూనివర్సిటీలో రూ.13.44 కోట్లతో టిపి, అకాడామిక్ బ్లాక్, గ్యాలరీ పనులు, మహబూబ్ నగర్ మున్సిపాలిటీలో రూ.37.87 కోట్లతో సిసి రోడ్లు, స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం, మహబూబ్ నగర్ మున్సిపాలిటీలో రూ.276.80 కోట్లతో ఎస్ టిపి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పాలమూరు యూనివర్సిటీలో రూ.42.40 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు.
ఈ కార్యక్రమానికి మంత్రులు జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, చిన్నారెడ్డి, ఎంపి మల్లు రవి, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం మహబూబ్‌నగర్ కలెక్టర్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. 2025 డిసెంబర్‌లోపు కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని, క్షేత్రస్థాయిలో పరిశీలించి యాక్షన్ ఎ÷-లాన్ రూపొందించాలని సూచించారు. గ్రీన్ ఛానెల్ ద్వారా నిధుల విడుదలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రతి నెలా ప్రాజెక్టు పనుల్లో పురోగతిపై సమీక్ష నిర్వహించాలని నిర్ణయించారు.

# ఆయారాం..గయారాం సంస్కృతి శ్రీకారం చుట్టిందే కాంగ్రెస్



**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
రాజ్యాంగ ప్రతిని పట్టుకుని మాట్లాడుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్.. రాజ్యాంగ వ్యతిరేక పార్టీ ఫిరాయింపులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బిఆర్ఎస్ ప్రశ్నించింది. తెలంగాణలో నిర్లజ్జగా పార్టీ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నా..రాజ్యాంగ చట్టాలు గుర్తుకు రావడం లేదా అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటి రామారావు ప్రశ్నించారు. మాజీమంత్రి హరీష్‌రావు, రాజ్యసభ సభ్యులు కెఆర్ ఉరేవ్ రెడ్డిలతో కలసి ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. పార్టీ ఫిరాయింపులకు శ్రీకారం చుట్టిందే కాంగ్రెస్ పార్టీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఫిరాయింపుల నిరోధక చట్టం మరింత కఠినతరం చేస్తామన్న కాంగ్రెస్ దాన్ని గాలికి వదిలేసి ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నదని మండిపడ్డారు. ఆయారాం.. గయారాం సంస్కృతికి శ్రీకారం చుట్టింది ఆ పార్టీయేనన్నారు. 2014 కంటే ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పలుమార్లు ఫిరాయింపులను ప్రోత్సహించిందని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్ రెండూ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నాయని విమర్శించారు. ఈ వ్యవహారంపై సుప్రీం కోర్టులో కేసు వేస్తామని, స్పీకర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామని, రాష్ట్రపతికి కూడా ఫిర్యాదు చేస్తామని అన్నారు. అలాగే ఫిరాయింపుల అంశాన్ని పార్లమెంటులో ప్రస్తావిస్తాం అన్నారు. రాహుల్ గాంధీ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నారు. తెలంగాణ బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఏకంగా కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేయడమంటే ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేయడమే. సీఎం రేవంత్ స్వయంగా ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లి కండువాలు కప్పుతున్నారు. రాజ్యాంగ రక్షణ చేస్తున్నామని ఒక పక్క కాంగ్రెస్ గొప్పలు చెబుతూ ఫిరాయింపులను ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు. ఆయారాం, గయారాం సంస్కృతికి బీజం వేసింది కాంగ్రెస్ పార్టీయే. ఇప్పుడు అది పోచారం దాకా వచ్చిందన్నారు. ఆటోమేటిక్‌గా అనర్హత వేటు వేసేలా పదో షెడ్యూల్‌కు సవరణలు చేస్తామని కాంగ్రెస్ న్యాయ పత్రలో హామీ ఇచ్చి తెలంగాణలో ఫిరాయింపుల ప్రోత్సహిస్తోంది. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన ఏడాదిలో 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. డిసెంబర్ 9న రుణ మాఫీ చేస్తామని చెప్పారు. ఇప్పటివరకు ఒక్క హామీ కూడా నెరవేరలేదు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను మర్చిపోయి ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలను చేర్చుకుందని కెటిఆర్ విమర్శించారు. గోవా, కర్ణాటకలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీజేపీ కొనుగోలు చేస్తున్నదన్న రాహుల్ గాంధీ.. ఇప్పుడు తెలంగాణాలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను తమ పార్టీలోకి చేర్చుకుంటున్నారు. మణిపూర్‌లో ఎమ్మెల్యే పార్టీ ఫిరాయిస్తే.. ఆ ఎమ్మెల్యేని సుప్రీకోర్టు డిస్‌క్వాలిఫై చేసింది. ఎవరైనా ఎమ్మెల్యే, ఎంపీ పార్టీ ఫిరాయిస్తే వారిని డిస్ క్వాలిఫై అయ్యేలా చట్టం తీసుకురావాలని రాహుల్ చెప్పారు. పార్లమెంట్‌లో ఆయన రాజ్యాంగాన్ని చూపిస్తారు కానీ ఆ రాజ్యాంగాన్ని మాత్రం పాటించడం లేదన్నారు. పార్టీ ఫిరాయింపులపై అవసరమైతే రాష్ట్రపతిని కలుస్తాం. లోక్‌సభ స్పీకర్‌ను కలుస్తాం. సుప్రీంకోర్టులో కేసు వేస్తాం. రాజ్యాంగ రక్షకుడిగా రాహుల్ గాంధీ ఆస్కార్ అవార్డు స్థాయిలో నటిస్తున్నారు. ఆచరణలో రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఒక్కో బీఆర్ఎస్ ఎంఎల్ఏను కొనడానికి ఎంత ఖర్చు పెడుతున్నారు' అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్‌కు ప్రజలు 9 సార్లు అధికారం కట్టబెట్టారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మా భారాస ఎమ్మెల్యేలను ఆరుగురిని లాగేసుకుంది. ఆరుగురు ఎమ్మెల్సీలు, ఒక రాజ్యసభ సభ్యుడిని చేర్చుకుందని కేటీఆర్ అన్నారు. యాంటీ డిఫెక్షన్ లా తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని.. ఇప్పుడు వలసలను ప్రోత్సహించేది కూడా కాంగ్రెస్ పార్టీనే అని విమర్శించారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని.. ఇప్పుడు ఆ హామీలనే మర్చిపోయిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని చెప్పి వాటినీ విస్మరించారన్నారు. డిసెంబర్ 9వ తేదీనే రుణ మాఫీ చేస్తామని ప్రకటించారని.. ఇప్పటి వరకు ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. అసెంబ్లీ స్పీకర్.. పార్టీ మారిన ఎమ్మెల్సీలపై చర్యలు తీసుకోకపోతే తాము సుప్రీంకోర్టును ఆశ్రయిస్తా మన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే.. కాంగ్రెస్‌లో చేరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా నిలబడ్డాడని అన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఫిరాయింపులపై స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తామని.. రాష్ట్రపతికి కూడా ఫిర్యాదు చేస్తామని కేటీఆర్ తెలిపారు.

# మహిళలకు హామీలిచ్చి మోసం చేస్తారా

**హైదరాబాద్, నేటిధాత్రి :**
ఇందిరాగాంధీ అధికారంలో ఉన్నప్పుడు కూడా తెలంగాణ మహిళలకు ఇంత అన్యాయం జరగలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని ధర్నాచౌక్ వద్ద భాజపా మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించిన ఘనత భాజపాదేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేని అనేక హామీలు ఇచ్చిందని విమర్శించారు. మహిళలకు ప్రతి నెల రూ.2,500 ఇస్తామన్న రేవంత్ ప్రభుత్వం.. వారికి రూ.20 వేల బాకీ ఉందని తెలిపారు. వృద్ధులకు రూ.4 వేల పింఛన్ ఎప్పటి నుంచి ఇస్తారని ప్రశ్నించారు.
'కల్యాణలక్ష్మి కింద రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తామన్నారు.. ఇవ్వలేదు. మహిళలకు ఉచిత ప్రయాణం ఇచ్చి.. బస్సులు తగ్గించారు. తెలంగాణ ఆడబిడ్డల తరఫున ప్రశ్నించే బాధ్యత మేం తీసుకున్నాం. హామీల అమలు కోసం సీఎంపై ఒత్తిడి తెస్తాం. కర్ణాటకలో కూడా హామీలు అమలు చేయట్లేదు. రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్స్ విధిస్తున్నారు. రాహుల్ గాంధీ పర్యటనల కోసం పన్నులు ఉపయోగిస్తున్నారు. హామీలు ఎప్పటి నుంచి అమలు చేస్తారని ప్రశ్నిస్తున్నా. పథకాల పేరుతో తెచ్చిన అప్పులు ఏం చేస్తున్నారు? మహిళలపై సీఎంకు గౌరవం ఉంటే బెల్ట్ షాపులు మూయించాలి. రాష్ట్రం ఏర్పాటై పదేళ్లయినా కొత్త రేషన్‌కార్డులు ఇవ్వలేదు. దీంతో మహిళలు గ్యాస్ కనెక్షన్లు తీసుకోలేకపోతున్నారు. కొత్త రేషన్ కార్డులు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే నష్టం ఏంటని, తెల్ల రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రధాని మోదీ 5 కిలోల బియ్యం ఉచితంగా ఇస్తున్నారని కిషన్‌రెడ్డి తెలిపారు.

# ఖమ్మం జిల్లాలో మరో రైతు ఆత్మహత్యాయత్నం



**హైదరాబాద్, నేటిధాత్రి :**
కాంగ్రెస్ ప్రజా పాలనలో రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. సాగు సాగక, సర్కారు భరోసా కానరాక అప్పులు తీర్చే మార్గం లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తాజాగా ఖమ్మం జిల్లాలో మరో రైతు ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు.
గత పది రోజుల్లో ఖమ్మం జిల్లాలో ఇది నాలుగో సంఘటన కావడం రైతుల దీన స్థితికి అద్దం పడుతున్నది. వివరాల్లోకి వెళ్తే.. ఖమ్మం జిల్లా రఘునాథ్ పల్లి మండలం రజాబ్ అలీ నగర్‌కు చెందిన ప్రసాద్ (32) అనే రైతు 15 ఏండ్లుగా పోడు భూమి సాగు చేసుకుంటూ జీవిస్తున్నాడు.
ఇదే క్రమంలో తనకు సంబంధించిన ఆరున్నర ఎకరాల భూమి విషయంలో ఓ కానిస్టేబుల్‌తో వివాదం నెలకొంది. తాము సుమారు 15 ఏండ్లుగా పోడు భూమి సాగు చేసుకుంటున్న భూమిలో కానిస్టేబుల్ తన కూతురు పేరుమీద అక్రమంగా పట్టా తీసుకున్నాడని ఆరోపిస్తూ రైతు ప్రసాద్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స అందిస్తున్నారు.
కాగా, తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు, ఆత్మహత్యాయత్నాలు నిత్యకృత్యం అయినా కాంగ్రెస్ ప్రభు త్వానికి చీమకుట్టినట్లైనా లేకపోవడం దుర్మార్గమని పలువురు బుద్ధి జీవులు మండిపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీ ఫిరాయింపులు మాని పట్టెడన్నం పెట్టే రైతుల సంక్షేమం పట్ల శ్రద్ధ చూపాలని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతుల సమస్యలు పరిష్కరించాలని వివిధ పార్టీల నేతలు, రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# సీఎం రేవంత్‌తో క్రికెటర్ సిరాజ్ భేటీ




**హైదరాబాద్, నేటిధాత్రి :**
టీ20 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత భారత క్రికెటర్లకు వారి వారి సొంత నగరాల్లో ఘనం గా స్వాగతం లభిస్తుంది. తాజాగా టీమిండియా ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ హైదరాబాద్ చేరుకున్న తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ని కలిశారు. టీ20 వరల్డ్ కప్ గెలిచినందుకు సిరాజ్ ను సీఎం రేవంత్ రెడ్డి శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా సిరాజ్ టీమిండియా జెర్సీని సీఎం రేవంత్ రెడ్డికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో క్రికెటర్ అజారుద్దీన్, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. వెస్టిండీస్, అమెరికా వేదికలుగా ఇటీవలే జరిగిన టీ20 వరల్డ్ కప్ ను భారత జట్టు గెలుచుకుంది. భారత జట్టుకు ఎంపికైనా 15 మంది స్క్వాడ్ లో సిరాజ్ ఒక సభ్యుడు. లీగ్ మ్యాచ్ ల వరకు ఆడిన సిరాజ్,.. సూపర్ 8 మ్యాచ్ లకు బెంచ్ కు పరిమితమయ్యాడు. ఆడిన మూడు మ్యాచ్ ల్లో ఒక వికెట్ పడగొట్టాడు. పొదుపుగా బౌలింగ్ చేసి ఆకట్టుకున్నాడు. సిరాజ్ ప్రస్తుతం జింబాబ్వే పర్యటనకు దూరంగా ఉన్నాడు. వరల్డ్ కప్ తర్వాత రెస్ట్ ఇచ్చిన ఆటగాళ్లలో సిరాజ్ ఒకరు. ఆగస్టులో సొంతగడ్డపై శ్రీలంకతో జరిగే మూడు వన్డేల సిరీస్‌కు సిరాజ్ అందుబాటులో ఉండనున్నాడు. అంతకముందు సిరాజ్ భారత ఆటగాళ్లతో పాటు ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన సంగతి తెలిసిందే.

# అంగరంగవైభవంగా ఎల్లమ్మ కళ్యాణోత్సవం

**హైదరాబాద్, నేటిధాత్రి :**
హైదరాబాద్ బల్కంపేట్ ఎల్లమ్మ కల్యాణం వైభవంగా జరిగింది. .అమ్మవారి కల్యాణానికి ఉదయం నుంచే భక్తులు భారీగా తరలివచ్చారు. ఎల్లమ్మ కల్యాణానికి ఆలయ అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక అలంకరణలో అమ్మవారి దర్శనమిచ్చారు. ప్రభుత్వం తరపున మంత్రులు కొండా సురేఖ,పొన్నం ప్రభాకర్ పట్టువస్త్రాలు సమర్పించారు. మేయర్ గద్వాల విజయలక్ష్మి కూడా హాజరయ్యారు. ఎల్లమ్మ తల్లి దేవస్థానం అమ్మవారి గర్భాలయాన్ని ఆలయ అధికారులు ప్రత్యేకంగా అలకంరించారు. అమ్మవారి మూలవిరాట్ కు బంగారు చీరతో అలంకరణ చేశారు. ఎల్లమ్మ అమ్మవారు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. అమ్మవారికి 27 చీరలు,స్వామి వారికి 11 పంచెలతో . రంగు రంగుల పూలతో అమ్మవారి ప్రధాన ఆలయం, పరిసరాలను తీర్చిదిద్దారు. అమ్మవారి మూలవిరాట్‌కు బంగారు చీరతో అలంకరణ చేశారు. ఆలయంలో ఎల్లమ్మ అమ్మవారు ప్రత్యేక అలంకరణలో దర్శనమచ్చారు. రంగురంగు పూలతో అమ్మవారి ప్రధాన ఆలయం, పరిసరాలను తీర్చిదిద్దారు సిబ్బంది. భక్తుల కోసం క్యూలైన్లు, ÷ఎఖ ఎంట్రీ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచే ఆలయానికి భక్తులు క్యూ కట్టారు. లక్షల్లో భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. మూడ్రోజుల కల్యాణ మహోత్సవంలో భాగంగా మొదటి రోజు పెళ్లి కల్యాణ మహోత్సవం జరిగింది. బుధవారం ఉదయం 5 గంటలకు నాదస్వర మంగళ వాయిద్యములు, అభిషేకం నిర్వహిస్తారు. దేవతాపూజలు, అగ్ని ప్రతిష్ఠ గణపతిహోమం, మహా శాంతి హోమం, బలిహరణం, పూర్ణాహుతి ఉంటాయి. అలాగే రాత్రి ఆరు గంటల నుంచి అమ్మవారి రథోత్సవం జరుగనుంది. దీంతో కళ్యాణ ఉత్సవాలు ముగుస్తాయి. ఉత్సవాలకు వచ్చే భక్తులకు పార్కింగ్ ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశారు.


# ఓయూలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**హైదరాబాద్ , నేటిధాత్రి :**
ఉస్మానియా యూనివర్సిటీలో ఉద్రిక్త వాతావరణం కొనసాగుతూనే ఉంది. ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఎదుట సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్‌వీ నాయకులు దహనం చేశారు. రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీఎం డౌన్ డౌన్ అంటూ నినదించారు. ఆందోళనకు దిగిన బీఆర్ఎస్‌వీ నాయకులను పోలీసులు చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నారు.
ఈ సందర్భంగా బీఆర్ఎస్‌వీ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగుల ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ పార్టీ.. నిరుద్యోగుల కన్నీటికి కారణమైందంటూ మండిపడ్డారు. నిరుద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డీఎస్సీని వాయిదా వేసి, 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ వేయాలని బీఆర్ఎస్‌వీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో నిరుద్యోగులే తగిన బుద్ధి చెప్తారని వారు పేర్కొన్నారు.
మరో వైపు ఓయూలో పోలీసులు భారీగా మోహరించారు. స్థానిక పోలీసులతో పాటు సీఆర్పీఎఫ్ బలగాలను రంగంలోకి దించారు. ల్యాండ్ స్కేప్ గార్డెన్‌లోకి ప్రవేశించిన పోలీసు బలగాలు.. విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేశారు. కనిపించిన విద్యార్థిని కనిపించినట్టే అదుపులోకి తీసుకున్నారు. విద్యార్థుల నుంచి పోలీసులు బలవంతంగా సెల్‌ఫోన్లు లాక్కున్నారు. ఫోన్లు ఎందుకు తీసుకుంటున్నారంటూ విద్యార్థులు పోలీసులను నిలదీశారు. దీంతో విద్యార్థుల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించారు.
పోలీసు బలగాలను చూసి విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ కాలం నాటి పరిస్థితులు గుర్తుకు వస్తున్నాయని గుర్తు చేశారు. అసలు యూనివర్సిటీలోకి పోలీసులకు ఎలా అనుమతిస్తారని ప్రశ్నించారు. మేం ఉగ్రవాదులం కాదు.. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు కూడా లేదని నిలదీశారు. తమ ఓట్లతో గెలిచిన రేవంత్ రెడ్డి.. తమపైనే కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం సరికాదని నిరుద్యోగ అభ్యర్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతా

**మాస్కో, నేటిధాత్రి :**
రాబోయే ఐదేళ్ల పదవీకాలంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మారుస్తామని ప్రధాని మోదీ అన్నారు. గత పదేళ్లలో భారత్ ఎంతగానో పురోభివృద్ధి సాధించిందని అననారు. ఇటీవలే మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశానని, మూడు రెట్ల వేగంతో పని చేయాలని నిర్ణయించుకున్నానని అన్నారు. మంగళవారం రష్యా రాజధాని మాస్కోలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఇక్కడికి తాను ఒక్కడినే రాలేదని, 140 కోట్ల మంది భారతీయుల ప్రేమను వెంట తీసుకొని వచ్చానని వ్యాఖ్యానించారు. పదేళ్లలో జరిగిన అభివృద్ధి జస్ట్ ట్రైలర్ మాత్రమే అన్నారు దేశం మారుతోందని ప్రపంచమంతా గర్విస్తోందన్నారు.విదేశాల్లో ఉంటున్న భారతీయులు దేశాన్ని చూసి గర్విస్తున్నారని చెప్పారు. మహిళలను లక్షాధికారులను చేస్తున్నామన్నారు. భారత్‌లో పేదల కోసం 3 కోట్ల ఇళ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. భారత్ జీ20 సదస్సును సమర్థవంతంగా నిర్వహించిందన్నారు. కోవిడ్ సంక్షోభాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్నామని చెప్పారు. భారత్ ను ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థగా మార్చామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద హెల్త్ ఇన్సురెన్స్ స్కీంను అమలు చేస్తున్నామని తెలిపారు. 2024కు ముందు దేశం నిరాశతో ఉండేది.. ఇపుడు ఆత్మవిశ్వాసంతో నిండి ఉందన్నారు.
డిజిటల్ పేమెంట్స్ తో కొత్త రికార్డులు సృష్టిస్తున్నామని చెప్పారు మోదీ. ప్రపంచంలోనే ఎత్తైన ప్రదేశంలో రైల్వే బ్రిడ్జి నిర్మించామని.. పదేళ్లలో 40 వేల కి.మీ. రైల్వే లైన్లను ఎలక్ట్రిఫికేషన్ చేశామని, ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మించామని పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో140 కోట్ల మంది భారతీయుల పాత్ర ఉందన్నారు. టీ20 వరల్డ్ కప్ గెలిచి దేశం సంబురాలు చేసుకుంది.. చివరి వరకు టీమిండియా పోరాడింది. ఓటమి ఒప్పుకోని వారినే విజయం వరిస్తుందన్నారు. భారత్ రష్యా మధ్య సంబంధాలు ఎప్పటికీ కొనసాగుతూనే ఉంటాయన్నారు. 10 సంవత్సరాలలో సెమీకండక్టర్ల నుంచి ఎలక్ట్రానిక్ తయారీ, గ్రీన్ హైడ్రోజన్ నుంచి ఎలక్ట్రిక్ వాహనాల వరకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల వరకు మరింత వేగంగా అభివృద్ధి చెందబోతున్నామని చెప్పారు. సవాళ్లను స్వీకరంచడంలో భారత్ ముందంజలో ఉంటుందన్నారు. ఏ దేశానికి సాధ్యం కాని విధంగా చంద్రయాన్ ప్రయోగం చేశాం. చంద్రుని దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలి దేశంగా గుర్తింపు పొందాం. డిజిటల్ లావాదేవీల్లో ప్రపంచంలోనే నంబర్‌వన్‌గా ఉన్నాం. స్టార్టప్‌ల్లో ప్రపంచంలోనే మూడో స్థానానికి చేరుకున్నాం. 2014లో వందల్లో ఉన్న స్టార్టప్‌లు నేడు లక్షల్లోకి చేరాయి. భారత్ రికార్డు స్థాయిలో పేటెంట్లను సాధిస్తోంది. ప్రపంచంలో అతిపెద్ద ఆరోగ్యబీమా వ్యవస్థ భారత్‌లో ఉంది. భారత్‌ను ప్రపంచంలో మూడో ఆర్థికవ్యవస్థగా నిలబెడతాను. మన ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే పటిష్ఠమైంది అని వివిధ రంగాల్లో భారత్ సాధిస్తోన్న విజయాలను ప్రస్తావించారు. భారత్ ఘనతను ప్రపంచం గుర్తించకతప్పని పరిస్థితి తెచ్చామని వ్యాఖ్యానించారు. భారత యువతే దేశ నిజమైన ఆస్తి అని, ఆత్మవిశ్వాసం దేశానికి అతిపెద్ద ఆయుధమని అన్నారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం వేళ.. భారత విద్యార్థులు చిక్కుకుపోతే, వారిని కాపాడటంలో పుతిన్ సహకరించారని మోదీ గుర్తుచేశారు. ఈసందర్భంగా ఆయనతో పాటు రష్యా ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. భారత్-రష్యా నమ్మకమైన మిత్రులు. పరస్పర విశ్వాసం, గౌరవం ఆధారంగా ఈ స్నేహం కొనసాగుతోంది. రష్యాలో చలికాలంలో ఉష్ణోగ్రతలు మైనస్‌ల్లోకి పడిపోయినా, మన బంధం మాత్రం ఎప్పుడూ ప్లస్‌లోనే ఉంటుంది. మన స్నేహాన్ని ఆహ్లాదంగా ఉంచుతుంది. ఇప్పటివరకు నేను ఆరుసార్లు రష్యాలో పర్యటించాను. పుతిన్‌తో 17 సార్లు భేటీ అయ్యాను అని తెలిపారు. ఇకపోతే మోదీ, పుతిన్ 22వ భారత్-రష్యా వార్షిక సదస్సులో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షి సంబంధాలు, వాణిజ్యం, ఇంధన, రక్షణ రంగాల్లో సహకారానికి ఉన్న అవకాశాలపై చర్చలు జరపనున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం రష్యాకి చేరుకున్నారు. రష్యా రాజధాని మాస్కోలో ప్రధాని విమానం ల్యాండ్ కాగానే అక్కడి అధికారులు మోదీకి రెడ్ కార్పెట్ వేసి సాదర స్వాగతం తెలిపారు. దాండియా, గర్బా నృత్యాలతో రష్యా అధికారులు ఆయనకు వెల్‌కం చెప్పారు. ఈ పర్యటనలో భారత్, రష్యాల మధ్య పలు ముఖ్యమైన ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉంది. ఈ సమావేశం ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉండే అవకాశం ఉంది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నుండి చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో పాటు జెలెన్స్కీ నుండి నాటో వరకు ప్రతి ఒక్కరూ ఈ సమావేశంపై దృష్టి పెట్టారు. 2025 నాటికి భారత్, రష్యాల మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని ఇరు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. రష్యా 2025 నాటికి 50 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య పలు అంశాలపై చర్చలు జరగనున్నట్లు తెలుస్తోంది. వాటిలో ప్రధానంగ్గా ÷టైర్ జెట్ ÷ూజ-57పై ఒప్పందం. భారతదేశంలో యాంటీ ట్యాంక్ షెల్స్‌ను తయారీ పరిశ్రమకు సంబంధించి ఒప్పందం చేసుకునే అవకాశం ఉంది. మ్యాంగో ఆర్మర్-పియర్సింగ్ ట్యాంక్ రౌండ్ ఫ్యాక్టరీ డీల్, సైనిక లాజిస్టిక్స్ ఒప్పందంపై చర్చ, ప్రాంతీయ, ప్రపంచ భద్రతకు ప్రాధాన్యత, ఉక్రెయిన్-రష్యా యుద్ధంపై చర్చ, రక్షణ, చమురు, గ్యాస్‌కు సంబంధించిన అంశాలపై ఇద్దరు నేతలు చర్చించనున్నారు.

# చట్నీలో ఎలుక ఘటనపై మంత్రి ఆగ్రహం



**సంగారెడ్డి, నేటిధాత్రి :**
చట్నీలో ఎలుక పడిన ఘటనపై తక్షణమే విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని సంగారెడ్డి అదనపు కలెక్టర్, ఆర్డీవో, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులను మంత్రి దామోదార రాజనర్సింహ ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని చౌటకూరు మండలం సుల్తాన్‌పూర్‌లోని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల హాస్టల్‌లో చట్నీలో ఎలుక కనిపించిన ఘటన కలకలం రేపింది. దీనిపై తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖమంత్రి దామోదర రాజనర్సింహ స్పందించి.. అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ఉన్న హాస్టళ్లు, క్యాంటీన్లను తనిఖీ చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆహార పదార్థాలను తయారు చేసే నిర్వాహకులు ఈ÷ూంఎ లైసెన్స్ తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో నాణ్యమైన ఆహారం అందించేందుకు ఫుడ్ సేఫ్టీ అధికారులు నిరంతరం హోటళ్లు, రెస్టారంట్లతో పాటు బేకరీలు, హాస్టళ్లు, క్యాంటీన్లు, ఆహార పదార్థాలు తయారు చేసే నిర్వాహకులపై నిఘా ఉంచాలని అధికారులను మంత్రి ఆదేశించారు. మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ మాధురి జేఎన్‌టీయూ క్యాంపస్‌లోని వంట గదిని పరిశీలించారు. వంటగది అపరిశుభ్రంగా ఉండటంతో ప్రిన్సిపల్, కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఇంట్లో ఇలాగే ఉంటుందా? అని సిబ్బందిని నిలదీశారు. వెంటనే మెస్ కాంట్రాక్టర్‌ను మార్చాలని ఆదేశించారు. వందలాది మంది విద్యార్థులు తినే ఆహారం ఇలా అపరిశుభ్రంగా ఉండటం ఏంటని ప్రశ్నించారు. అంతకు ముందు విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రోజూ తినే ఆహారంలో బొద్దింకలు, బల్లులు, ఎలుకలు కనిపిస్తూనే ఉన్నాయని విద్యార్థులు వాపోయారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారాన్ని వడ్డించాలని సిబ్బందికి సూచించారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి



**భూపాలపల్లి, నేటిధాత్రి:**
మంగళవారం జిల్లా కేంద్రంలోని జయ శంకర్ ఎకో పార్కు లో అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎస్పి కిరణ్ ఖరే తో పాటు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎస్పీ కిరణ్ ఖరే ఏకో పార్కులో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా విస్తీర్ణం లో అడవి ప్రాంతం ఎక్కువగా ఉన్న జిల్లా అని ప్రభుత్వం సూచించిన విధంగా వనమహోత్సవం ద్వార జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కల నాటే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న రహదారుల వెంబడి, ఖాళీ ప్రదేశాలలోను, అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలోను, పాఠశాలల్లోను మొక్కలు నాటాలని అధికారులకు సూచించడం జరిగిందన్నారు. పెద్ద మొత్తంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కాలుష్య నివారణకు ప్రతి ఇంటి ఆవరణలో కనీసం మూడు నుండి ఐదు మొక్కలు తప్పకుండా నాటాలని ఎమ్మెల్యే అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని సింగరేణి, అటవి శాఖ, గ్రామ పంచాయతీ, మున్సిపల్ నర్సరీల ద్వారా గ్రామ, మున్సిపల్ స్థాయిలో ప్రతి ఇంటికి ఉచితంగా మొక్కలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. వృక్షాలను మనం రక్షించినప్పుడు అవి తిరిగి మనల్ని రక్షిస్తాయని కాబట్టి పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరు కంకణ బద్ధులుగా గ్రామస్థాయిలో పెద్ద ఎత్తున పండ్ల మొక్కలు, నీడనిచ్చే మొక్కలను నాటాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని భూపాలపల్లి జిల్లా రాష్ట్రంలోనే పర్యావరణ సమతుల్యత కలిగిన జిల్లా అని ప్రతి కుటుంబం తమ ఇంటి ఆవరణలో ఖాళీ స్థలాల్లో కచ్చితంగా మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సీసీఎఫ్ ప్రభాకర్, డీఎఫ్ఓ వసంత, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు వ్యవసాయ శాఖ అధికారి విజయభాస్కర్ అటవి శాఖ అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్ రాజేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లూరు మధు దాట్ల శ్రీను పిప్పాల రాజేందర్ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై శ్రీనివాస్ మరణానికి కారణమైన వారిని సస్పెండ్ చేయాలి

▶▶ఏ వై ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్యడిమాండ్.



**చిట్యాల, నేటిధాత్రి:**
అశ్వారావుపేట ఎస్ ఐ శ్రీనివాస్ ను కులం పేరుతో దూషించడమే కాకుండా అతని మరణానికి కారణమైన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు తో పాటు ఉద్యోగం నుండి సస్పెండ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య, తెలంగాణ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు దూడపాక సాంబయ్యాలి లు డిమాండ్ చేశారు. మంగళవారం రోజున జయశంకర్ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ .. ప్రభుత్వాలు మారినా అధికారులు ప్రజాప్రతినిధులు మారినా దళిత బతుకులు మారడం లేదన్నారు. దేశ వ్యాప్తంగా దళిత కులాల పై నిత్యం అనేక సంఘటనలు జరుగుతున్నాయి అని తెలిపారు . ఇటీవల అశ్వారావు పేట ఎస్ ఐ శ్రీనివాస్ దళిత కులానికి చెందినాడని కులం పేరుతో దూషించడమే కాకుండా అతని మరణానికి కారణమైన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు తో పాటు ఉద్యోగం నుండి తొలగించాలని అన్నారు. దళిత కులానికి చెందిన వారు చైతన్య వంతులై మానసిక ఒత్తిడికి లోనయితే నిజాయితీ గల ఎస్సీ ఎస్టీ ల బ్రతుకులు పెత్తందారీ వ్యవస్థలో కనుమరుగు అవుతున్నాయని ఆవేదన ఇప్పటికైనా ప్రతి విద్యావంతుడు ఏ ఉద్యోగి అయిన ఏ డిపార్ట్మెంట్ అయిన ఆత్మస్థైర్యం తో బాబా సాహెబ్ అంబేద్కర్ ని స్ఫూర్తి గా తీసుకుని ముందుకు వెళ్ళాలని చెప్పారు. కుల మతాలకు అతీతంగా సంఘటితంగా పోరాటం చేయాలని తెలిపారు .మృతి చెందిన శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.

# నేడు జరిగే ఆశా వర్కర్ కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలి

♦ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు.



భూపాలపల్లి, నేటిధాత్రి:
కేంద్ర ప్రభుత్వం ఎన్ని హెచ్ఎం స్కీమును రక్షించాలని ఆశలను కార్మికులకు గుర్తించి కనీస వేతనం 26వేల రూపాయలు పీఎఫ్ ఈఎస్ఐ తదితర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని కోరుతూ దేశవ్యాప్తంగా నేడు జరిగే కార్మికుల కోరికల దినం నిరసన కార్యక్రమాలు రాష్ట్రంలోని ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మెడికల్ ఆఫీసర్ కి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కి జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఆకుదారి రమేష్, మెట్టు కొండ లక్ష్మి. రాజేందర్, ఆశా వర్కర్లు స్రవంతి, కవిత, కుమారి పాల్గొన్నారు

# సామాన్యుడి పై కరెంట్ దాడులు...!

- ♦ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ జీరో బిల్లు రాని పరిస్థితి ఉపముఖ్యమంత్రి చెప్పినట్లు బిల్లు కట్టకుండా ఉన్న సామాన్యులు
- ♦ఇప్పుడు వేలకు వేలు బిల్లు బకాయిలు
- ♦జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో కరెంటు అధికారుల దాడులు
- ♦కనెక్షన్లు కట్ చేస్తున్నటువంటి వైనం

**జమ్మికుంట: నేటిధాత్రి:**
ప్రజా పాలన వచ్చింది ప్రజా సమస్యలు తీరుతాయని సామాన్యుడు సంబర పడ్డటువంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ప్రధానమైనది గృహాలకు ఉచిత కరెంటు 200 యూనిట్ల లోపు వాడుకుంటున్నటువంటి గృహాలకు ఉచిత కరెంటు ఇస్తామన్న కాంగ్రెస్ హామీ. అమలులో మాత్రం సామాన్యుడిని ముప్పు తిప్పలు పెట్టినటువంటి పరిస్థితిగా అవుపడుతున్నది. ఇండ్లలోకి వచ్చి ప్రజా పాలన దరఖాస్తు నెంబర్లు మీటర్ నెంబర్లు రేషన్ కార్డు నెంబర్లు రాసుకొని వెళ్లినప్పటికీ, మున్సిపల్ కార్యాలయంలో మరొకసారి దరఖాస్తులు పెట్టుకున్నప్పటికీ జీరో బిల్లులు రాలేనటువంటి పరిస్థితి ఉన్నది. దీనికి సామాన్యుడు బాధ్యుడా ఇది అదునుగా చూసుకొని మంగళవారం నాడు కొత్తపల్లి పరిధిలో లైన్మెన్లు ఇండ్ల చుట్టూ తిరుగుతూ కరెంటు బిల్లులు కట్టాలి లేకపోతే మీ కరెంటు కట్ చేస్తామని కరెంటు కట్ చేసినటువంటి పరిస్థితులు ఉన్నాయని సామాన్యుడు బిల్లులు కట్టలేక లబోదిబోమంటూ మొత్తుకుంటున్నటువంటి పరిస్థితులు ఉన్నవి. ఈ విషయం పైన కొత్త పెల్లికి సంబంధించి హబీబ్ ఆటో తోలుకొని బ్రతుకుతున్నటువంటి 6000 రూపాయల కరెంటు బిల్లు కట్టలేక ఆటో నడవలేక జీరో బిల్లు రాలేక ముప్పు తిప్పలు పడుతున్నట్లుగా తన ఆవేదనను వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా అధికారులు గానీ స్థానిక నాయకులు గానీ 200 లోపు యూనిట్లు కాలుతున్నటువంటి ఇండ్లకు జీరో బిల్లు వచ్చేటట్లుగా చేయాలని సామాన్యులను ఇబ్బందులు పెట్టొద్దని కోరాడు.

**➤బడా బాబుల వెంచర్లకు కొమ్ముకాస్తున్న కరెంటు అధికారులు**

- జమ్మికుంట మండల పరిధిలో కొన్ని వెంచర్లు కు నిబంధనలకు విరుద్ధంగా విద్యుద్దీకరణ జరిగింది వివరాలలోకి వెళితే ఎన్ని కె.వి ల ట్రాన్స్ఫార్మర్ కావాలి ఎన్ని పోల్స్ అవసరం ఉన్నవి కేబుల్ అవసరం ఎంత ఎరెక్షన్ మొత్తము పని విలువ అంచనా వేసి గవర్న మెంట్ రేట్ల ప్రకారం లైన్మెన్ లైన్ ఇన్స్పెక్టర్ అసిస్టెంట్ ఇంజనీర్ పర్యవేక్షించి డి గారి అప్రూవల్ వచ్చిన తర్వాత డిడి కట్టిన తర్వాత వర్క్ ఆర్డర్ వచ్చిన తర్వాత కనెక్షన్ ఇవ్వాలి అది కూడా ఎన్ని పోల్స్ కి కట్టారో పూర్తి పర్యవేక్షణ తర్వాత కానీ నిబంధనలు త్రుంగలో తొక్కి కొన్ని పోల్స్ కు మాత్రమే డబ్బులు కట్టించి మిగతా పోల్స్ కేబుల్స్ వెంచర్ వాళ్ళు తెచ్చుకున్న వాళ్లకు సహకరించి ప్రభుత్వ నిధికి గండి పరిచిన అధికారుల తీరు

# కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి ఎస్ఎఫ్ఐ



**పరకాల నేటిధాత్రి:**
విద్యారంగ సమస్యల పరిష్కారానికై 12న ఎస్ఎఫ్ఐ తలపెట్టిన చలో కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ పరకాల మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్ అన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం నుండి మొదలు ఇప్పటివరకు ఎనిమిది వేలకోట్ల స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్స్ బకాయిలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని అద్దె భవనాల్లో నడుస్తున్న సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని మరియు సోషల్ వెల్ఫేర్ ఎంజె పి గురుకులాల్లో మౌలికోసతులను కల్పించాలని జిల్లాలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలపై స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి,తేజ, యశ్వంత్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చల్లగరిగ నుండి కోటంచ వరకు 1.70 కోట్లతో బీటీ రోడ్డు పనులు ప్రారంభం



**చిట్యాల, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని చల్లగరికి నుండి మండలం కొడవటంచ గ్రామానికి బిటి రోడ్డు పనులు మంగళవారం రోజున ప్రారంభమైనాయి చల్లగరిగ నుంచి కోటంచ లింకు రోడ్డు వరకు 3.6 కిలోమీటర్ల బీటీ రోడ్డు పనులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు ఆ పార్టీ నాయకులు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. సుమారు రూ1.70 కోట్లతో నిర్మించనున్న ఈ రోడ్డు పనులను ప్రారంభించారు. కొంతకాలంగా చల్లగరిగ నుంచి కోటంచ వెళ్లే రోడ్డు దెబ్బతిని ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొవడంతో విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే నిధులు వెచ్చించి రోడ్డు మంజూరుకు ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. కాగా ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న రోడ్డు నిధులు మంజూరై పనులు ప్రారంభం కావడంతో రైతులు, రెండు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా చల్లగరిగ, కొడవటాంచ గ్రామస్తులతో పాటు మండల ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖిరాల మధువంశీకృష్ణ, కార్యదర్శి చిలుకల రాయకొమురు, యూత్ నాయకులు బొజ్జం వేణు, దేవేందర్, స్థానిక నాయకులు మేకల శ్రీనివాస్, ఆకుల సుధాకర్, మూల రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# డిమాండ్స్ డే ను జయప్రదం చేయండి

▶▶సిఐటియు కన్వీనర్ ఎం బి నర్సారెడ్డి

**భద్రాచలం నేటిధాత్రి:**
సంఘటిత అసంఘటిత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు నేడు జరిగే డిమాండ్స్ డే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తే పారిశుద్ధ్య కార్మికుల జనుల బాడీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికులందరూ ఒక తాటిపైకి వచ్చి వారి కనీస కోరికలను నిర్వర్తించుకునేందుకు డిమాండ్స్ డే ను నిర్వహిస్తున్నారని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ సర్కార్ కార్మిక కోడ్ ల పేరుతో కార్మిక చట్టాలను కాలరాస్తున్నారు అని ఆరోపించారు. ఎన్నో వందల మంది కార్మికులు తమ ప్రాణాలను పణంగా పెట్టి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని కూడా మోదీ సర్కార్ తీసివేయాలని చూస్తుందని విమర్శించారు. పని చేసే ప్రతి కార్మికుడికి కనీస వేతన చట్టం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో అనేక రకాల పోరాటాలను నిర్వహిస్తున్నామని భవిష్యత్తులో అన్ని సంఘాలను కలుపుకొని కార్మికుల హక్కుల కోసం మరిన్ని ఉద్యమాలు నిర్మిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ జనరల్ బాడీ సమావేశానికి రమాదేవి అధ్యక్షత వహించగా రమణ రమేషు నరసింహారావు వరలక్ష్మి మమత తదితరులు పాల్గొన్నారు

# బాలల అక్రమ రవాణా చేయడం నేరం



**నర్సంపేట, నేటిధాత్రి:**
మానవ,బాలల అక్రమ రవాణా చేయడం చట్టరీత్యా నేరమని నర్సంపేట ఏసీపీ వల్లూరి కిరణ్ కుమార్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని ఏసీపీ కార్యాలయంలో స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ సహకారంతో మానవ, బాలల అక్రమ రవాణాను అరికడదాం అని ముద్రించిన వాల్ పోస్టర్లు, కరపత్రాలను ఏసీపీ కిరణ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏసీపీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ మానవ,బాలల అక్రమ రవాణా నిర్మూలన కొరకు సమాజంలోని ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతతో కృషి చేయాలని పిలుపు నిచ్చారు. వ్యభిచార గృహాలలో సెక్స్ కొరకు, అవయవాల కొరకు, బానిసలుగా పని చేయించుకోవడానికి అక్రమ రవాణా చేస్తారని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, ఆడపిల్లలే అక్రమ రవాణాకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బెదిరించడం, బలవంతం చేయడం అధికారం దుర్వినియోగం చేయడం, అక్రమ రవాణాకు ప్రేరేపించడం చట్టప్రకారం నేరం అని అక్రమ రవాణాలో పాల్గొనే వ్యక్తులు చట్టప్రకారం జీవిత కాలం జైలు శిక్షకు అర్హులు అని కూడా హెచ్చరించారు. స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల పట్ల మహిళలు, ఆడపిల్లలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అపరిచిత వ్యక్తుల ప్రవర్తన పట్ల ఏమాత్రం అనుమానం కలిగినా "పోలీస్ - 100 మరియు చైల్డ్ హెల్ప్ లైన్ - 1098" టోల్ ఫ్రీ, హెల్ప్ లైన్ నంబర్స్ కి కాల్ చేసి సహాయం తీసుకొని రక్షణ పొందాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఏసీపీ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి




**రామడుగు, నేటిధాత్రి:**
భారతీయ జనతా పార్టీ రామడుగు మండల శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కరీంనగర్ జిల్లా రామడుగు మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించిన అనంతరం తహశీల్దార్ కి వినతిపత్రం అందచేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలను వెంటనే తీర్చాలని వారు కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారందరికీ ఉచిత రేషన్ కార్డులు, రైతు భరోసాను, రుణమాఫీ, నిరుద్యోగ భృతి, ఉద్యోగ ప్రకటనలు వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో ప్రజాలందరితో కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, తిర్మలాపూర్ మాజీ ఎంపీటీసీ మోడీ రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు పొన్నం శ్రీనివాస్ గౌడ్, ఉప్పు శ్రీనివాస్ పటేల్, బండ తిరుపతి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు పోచంపెల్లి నరేష్, పురేళ్ల శ్రీకాంత్ గౌడ్, యువ మోర్చా మండల అధ్యక్షులు దూరుశెట్టి రమేష్, దళిత మోర్చా మండల అధ్యక్షులు సంటి జితేందర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సింగసాని మల్లేశం, జిల్లా యువ మోర్చా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రామ్, మండల ఉపాధ్యక్షులు వేముండ్ల కుమార్, కారుపాకాల అంజిబాబు, జాతరగొండ ఐలయ్య, మండల యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు బండారి శ్రీనివాస్, ఐటి సెల్ మండల కన్వీనర్ మాడిశెట్టి జయంత్, మండల యువ మోర్చా కోశాధికారి మార్కొండ అనిల్, సీనియర్ నాయకులు జిట్టవేని అంజిబాబు, కట్ట రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీతక్క పుట్టినరోజు వేడుకలు



**కొత్తగూడ, నేటిధాత్రి:**
మహబూబాబాద్ జిల్లా ములుగు నియోజకవర్గం లోని కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ శ్రీమతి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క వారి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు బారీ కేక్ కట్ చేసి మంత్రి సీతక్క కు శుభాకంక్షలు తెలిపారు పార్టీ కార్యాలయం లో పూల మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో చల్లా నారాయణ రెడ్డి రాష్ట్ర నాయకులు, సుంకరబోయినా మొగిలి బ్లాక్ అధ్యక్షులు, లావణ్య వెంకన్న జిల్లా నాయకులు, బాణోత్ రూఫ్ సింగ్ జిల్లా కార్యదర్శి, పులుసం పుష్పలత శ్రీనివాస్, గుమ్మడి సమ్మయ్య టౌన్ అధ్యక్షులు, ఏస్ కే సల్మాన్ పాషా జిల్లా మైనార్టీ సెల్ నాయకులు, మల్లెల రణధీర్ సర్పంచ్ , హలవాత్ సాలూకి సురేష్ ఎంపిటిసి, ఈర్ప రాజేశ్వర్ సర్పంచ్, రాజం సారంగ%శీ%, సాంబయ్య బోల్లు రమేష్, వేణు, బిక్షపతి, సిరిగిరీ సురేష్, నోముల ప్రశాంత్ యాదవ్, అజ్మాత్ పాషా, వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు

# స్తంభం వేశారు- కనెక్షన్ మరిచారు?




**రామడుగు, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలోని పాత బస్టాండ్ చౌరస్తా వద్ద పాత విద్యుత్ స్తంభం వంగిపోవడంతో అది ప్రమాదమని గుర్తించిన విద్యుత్ శాఖ అధికారులు దాని పక్కనే మరో నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసి కనెక్షన్ ఇవ్వడంలో అలసత్వం వహించడంతో కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అకాల గాలి వర్షం నేపథ్యంలో పాతస్తంభం విరిగిపోయి ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నందున అధికారులు ఇప్పటికైనా స్పందించి నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభానికి కనెక్షన్ ఇవ్వాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# ఇద్దరు పంచాయితీ కార్యదర్శులను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్




**రామడుగు, నేటిధాత్రి:**కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలోని ఓవ్యక్తి అక్రమ నిర్మాణాన్ని కులగొట్టాలని జిల్లా పంచాయతీ అధికారి ఉత్తర్వులను జారీ చేసిన ఆట్టి ఉత్తర్వులను అమలు చేయకపోగా ఇతరులకు డిమాండ్ రిజిస్టర్ ప్రతిని జారీ చేసినందున గ్రామ పంచాయతీ కార్యదర్శి మహబూబ్ పాషాని, దేశరాజుపల్లి గ్రామంలోని ఒక వ్యక్తికి అక్రమంగా ఇంటిపన్ను రశీదు జారీ చేయడం, నిబంధనలకు విరుద్ధంగా ఆస్తి మార్పిడి కారణంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్ లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# బేటి బచావో బేటి పడావో పై అవగాహన కార్యక్రమం

**శాయంపేట నేటిధాత్రి:**
శాయంపేట మండల కేంద్రంలో మహిళలు పిల్లలు దివ్యాం గులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి ఆదేశాల మేరకు జిల్లా మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం 100 రోజుల మిషన్ శక్తి అవగాహన కార్యక్రమాల్లో భాగంగా మండలం అధికారుల కు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా మిషన్ కోఆర్డినేటర్ కళ్యాణి బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా ఆడ,మగపిల్లలు ఇద్దరిని సమానముగా చూడాలని, లింగ వివక్ష చూపరాదని ప్రభుత్వం నిర్ణయించిన విధంగా బాలికలకు 21 సంవత్సరాలు బాలురకు 25 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు వివాహానికి దూరంగా ఉండాలని సూచించారు. భేటీ బచావో భేటీ పడావో పథకం, సైబర్ క్రైమ్, ఏమైనా సమస్యలు వస్తే తప్పకుండా పిర్యాదు చేయాలని టోల్ ఫ్రీ నెంబర్ 1098, 181 గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ వెంకటేశ్వర్లు, పోలీస్ డిపార్ట్మెంట్, ఐసిడిఎస్ – సూపర్ వైజర్ సునిత, మంజుల, డి హెచ్ ఈ డబ్లు జెండర్ స్పెషలిస్ట్ స్వర్ణ లత, మానస ,పంచాయతీ కార్యదర్శులు, ఏ డబ్ల్యు టి, ఏ ఎస్ హెచ్ ఏ పాల్గొన్నారు.

ఆరోగ్య ధాత్రి
9-07-2024
బుధవారం

# ఏది మంచి? ఏది చెడు?



పిండిపదార్థాలు ఆరోగ్యకరమైన పోషకాలే! శక్తిని సమకూర్చే శక్తి భాండాగారాలే! అయినా బరువు పెరుగుతామనే భయంతో తినడానికి వెనకాడుతూ ఉంటాం. అయితే ఏ పిండిపదార్థాలు మంచివో, ఏవి చెడ్డవో తెలుసుకుని మసలుకోవాలి.

పిండిపదార్థాలు ప్రధాన పోషకాలు. మనం రోజూ తీసుకునే ఆహారంలో 70% పిండిపదార్థాలే ఉంటాయి. జీర్ణవ్యవస్థ పిండిపదార్థాలను గ్లూకోజ్‌గా మారుస్తుంది. శరీరం ఈ గ్లూకోజ్‌ను కణజాలం, కణాలు, అవయవాల శక్తి కోసం వినియోగిస్తుంది. అత్యంత ముఖ్యమైన, కీలకమైన పిండిపదార్థం గ్లూకోజ్. జీవరాశులన్నీ శక్తి కోసం వాడుకునే సులువైన చక్కెర (మోనోశాఖరైడ్) ఇది. పిండిపదార్థాలు శరీర బరువును కచ్చితంగా పెంచుతాయి. అయితే అనవసరమైన చెడు పిండిపదార్థాలు ఎక్కువగా తీసుకుంటూ, అవసరమైన మంచి పిండిపదార్థాలను పరిమితంగా తీసుకునేవారికి ఈ సమస్య సహజం. కాబట్టి వాటిలో ఏవి మంచి, ఏవి చెడు? అనే విషయం మీద అవగాహన ఏర్పరుచుకోవాలి.

**పిండిపదార్థాలు లోపిస్తే?**

పిండిపదార్థాలు లోపిస్తే ఆ లోపం ఈ లక్షణాల ద్వారా బయల్పడుతుంది. అవేంటంటే....

నీరసం– నోటి దుర్వాసన

మలబద్ధకం

వాంతులు

తలనొప్పిజి

పోషకలోపం

**మంచి పిండిపదార్థాలు (కాంప్లెక్స్ కార్బ్స్)**

వీటిలోని రసాయన రూపం, పీచులను జీర్ణం చేసుకోవడానికి శరీరం ఎక్కువ శక్తిని ఖర్చుచేయవలసివస్తుంది. వీటి నుంచి అందే శక్తి శరీరానికి ఎక్కువ సమయంపాటు ఉ పయోగపడుతుంది. మంచి పిండిపదార్థాలలో....

పోషకాలు, పీచు ఎక్కువ

గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువ

తక్కువ క్యాలరీలతోనే కడుపు నిండుతుంది

శరీరం శక్తిని ఖర్చు చేసుకునే వేగం (మెటబాలిజం) పెరుగుతుంది.

పొట్టు తీయని గోధుమలతో తయారైన బ్రెడ్, రొట్టెలు, తృణధాన్యాలు, ఆకుపచ్చని కూరగాయలు, చిలకడదుంపలు, తాజా పళ్లు ఈ కోవకు చెందినవి.

**చెడు పిండిపదార్థాలు (సింపుల్ కార్బొహైడ్రేట్స్)**

ఇవన్నీ పొట్టు తీసి, పాలిష్ చేసిన పదార్థాలు. వీటిలో సహజసిద్ధ పోషకాలు, పీచు తక్కువ. చెడు పిండిపదార్థాల్లో....

పీచు, పోషకాలు అతి స్వల్పం

గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువ

క్యాలరీలు కొవ్వుగా మారతాయి

అత్యధిక గ్లూకోజ్ స్థాయిలు (నీరసం తెప్పిస్తాయి)

చాక్లెట్లు, తీపి పదార్థాలు, తీపి జోడించిన తృణధాన్యాలు, సోడాలు, శీతల పానీయాలు, పొట్టు తీసిన పిండ్లు ఈ కోవకు చెందినవి.

**మేలురకం పిండిపదార్థాలు వీటిలో...**

ఓట్స్‌తో తయారైన బిస్కెట్లు, నారింజ రసం, యాపిల్, కేరట్లు, టమేటాలు, ఎండుద్రాక్ష, ద్రాక్ష, అరటిపండ్లు

ఓట్‌మీల్: ఎక్కువ సమయంపాటు శక్తినిచ్చే నిలకడైన పిండిపదార్థం ఇది. నీళ్లు కలిపి తయారుచేసిన ఒక కప్పు ఓట్‌మీల్‌లో 159 క్యాలరీలు ఉంటాయి. 4 గ్రాములు పీచు, 6 గ్రాముల మాంసకృత్తులు ఉంటాయి.


యాపిల్: భోజనానికి, భోజనానికి మధ్య తీసుకోవలసిన ఈ అల్పాహార ఫలంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించే 4 గ్రాముల పీచు, పెక్టిన్‌లు ఉంటాయి. మాంసకృత్తులు పుష్కలంగా ఉ ండే వేరుసెనగపప్పుతో తయారయ్యే వెన్నతో కలిపి తీసుకుంటే ప్రయోజనకరం.

చిలకడదుంపలు: ఇది నిజమైన 'సూపర్ ఫుడ్'. కప్పు చిలకడదుంప ముక్కల్లో 7 గ్రాముల పీచు, అత్యధిక విటమిన్ ఎ, సిలు, 4 గ్రాముల మాంసకృత్తులు ఉంటాయి.

మినుములు: ఒక కప్పు ఉడకబెట్టిన పొట్టు తీయని మినుముల్లో 15 గ్రాముల పీచు, అంతే పరిమాణంలో మాంసకృత్తులు ఉంటాయి. ఇంత పరిమాణంలో పోషకాలు మరే పదార్థంలోనూ ఉండవు.

టమేటాలు: వీటిలో విటమిన్లు, ఖనిజలవణాలు పుష్కలం. పీచుతో పాటు లైకోపీన్ అనే యాంటీఆక్సిడెంటు కూడా వీటిలో ఉంటాయి.

# నీటిని ఇక తినొచ్చు.. ఆకట్టుకుంటున్న రెయిన్ డ్రాప్ కేక్..!



నీరు లేకుండా ప్రాణికోటి నిలువలేదు. అయితే ఇక నీటిని తాగడంతో పాటు తినడం కూడా కండ్లకు కట్టనుంది. జపనీస్ డెజర్ట్ ఈ అసాధారణ, సంప్రదాయేతర ఆవిష్కరణకు వేదిక కానుంది. శాస్త్ర, సాంకేతిక రంగాలే కాకుండా నోరూరించే వినూత్న రుచులకూ జపనీయులు అబ్బురపరిచే ఆవిష్కరణలకు నాంది పలుకుతున్నారు. నీటి చుక్క తరహాలో ఉండే రెయిన్‌డ్రాప్ కేక్‌ను జపనీయులు తయారుచేస్తున్నారు.

రెయిన్‌డ్రాప్ షేప్‌లో ఈ కేక్ కనిపిస్తూ నోరూరిస్తుంది. అయితే నీటితో నిండిఉండే ఈ వినూత్న కేక్ ప్రస్తుతం నెట్టింట హాట్ డిబేట్‌కు కేంద్ర బిందువైంది. ఈ రెయిన్‌డ్రాప్ కేక్‌కు జపాన్ చెఫ్‌లు వినూత్న క్రియేటివ్ టచ్ ఇస్తున్నారు. జపాన్ భాషలో మిజు షింజెన్ మోచిగా పిలిచే ది వాటర్ కేక్‌ను దక్షిణ జపనీస్ ఆల్ప్స్‌లోని కైకోమా పర్వతం నుండి సేకరించిన నీటితో తయారు చేస్తారు.

ఆల్ప్స్ నుండి వచ్చే నీరు సహజంగా అద్భుత రుచి కలిగిఉంటుందని చెబుతారు. ఈ కేక్‌లో వాడే కీలక పదార్ధం జున్నును నీటితో మిక్స్ చేస్తారు. రోస్టెడ్ సోయాబీన్ ఫ్లోర్, షుగరీ సిరప్‌తో కలిపి రెయిన్‌డ్రాప్ కేక్‌ను సర్వ్ చేస్తారు. గ్లూటెన్ ఫ్రీ, లో క్యాలరీ డైట్‌ను జపాన్‌లో అధికంగా ఇష్టపడటంతో ఈ కేక్‌కు క్రేజీ డిమాండ్ నెలకొంది.

# ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేస్తే..!



ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేస్తే, కడుపు దగ్గర పేరుకునే మొండి కొవ్వు కరుగుతుందనీ, త్వరగా బరువు తగ్గవచ్చని కొందరు అనుకుంటూ ఉంటారు. కానీ దీన్లో నిజమెంత?

ఖాళీ కడుపుతో చేసే వ్యాయామాన్ని ఫాస్టెడ్ కార్డియో అంటారు. ఇలా వ్యాయామం చేయడం వల్ల, శరీరం మనం తీసుకున్న ఆహారం నుంచి కాకుండా తనలో పేరుకుని ఉన్న కొవ్వు, కార్బొహైడ్రేట్ల నుంచి శక్తిని సంగ్రహిస్తుందని అనుకుంటాం. కానీ నిజానికి వ్యాయామానికి ముందు సరిపడా పోషకాలు తీసుకోవడం వల్ల సమర్ధంగా వ్యాయామం చేయగలగడంతో పాటు కండర నష్టాన్ని అరికట్టగలుగుతాం. అలాగే వ్యాయామం చేయడానికి సరిపడా శక్తి సమకూరి అలసిపోకుండా ఉంటాం. కాబట్టి వ్యాయమానికి 45 నిమిషాల ముందు ఒక పండు లేదా స్నాక్ తీసుకోవడం తప్పనిసరి. మరీ ముఖ్యంగా 50 ఏళ్లు పైబడిన వాళ్లు తప్పనిసరిగా వ్యాయమానికి ముందు స్నాక్ తినాలి.

ఎలాంటి ఆహారం?

బ్లాక్ కాఫీ లేదా ప్రి వర్కవుట్ కెఫిన్‌ను ప్రివర్కవుట్ డ్రింక్‌గా తీసుకోవచ్చు. కార్బ్స్ తినాలనుకుంటే యాపిల్ లేదా పాలతో పాటు ఒక అరటిపండు లేదంటే కొన్ని డ్రై ఫ్రూట్స్ తీసుకోవచ్చు. తినడానికి ఇష్టపడని వాళ్లు, గ్లూకోజ్, లేదా ఎలక్ట్రొలైట్స్ కలిగిన నీళ్లను వ్యాయామానికి ముందు, వ్యాయామం చేస్తున్నప్పుడు తాగుతూ ఉండాలి.

# ఒక్కో రంగుకు ఒక్కో బెనిఫిట్ ఉందని తెలుసా!



ఆకర్షణీయమైన రంగులతో కూడిన పండ్లు, కూరగాయల్లో విలువైన పోషకాలుంటాయి. వాటిలో ఉండే ఫైటోకెమికల్స్‌ను బట్టి పండ్లు, కూరగాయలకు ఆయా రంగులు సమకూరతాయి. అయితే ఒక్కో రంగుకు కొన్ని నిర్దిష్టమైన ఆరోగ్య ప్రయోజనాలుంటాయి. అవేంటంటే...

ఆకుపచ్చ: ఈ రంగుతో కూడిన పండ్లు, కూరగాయలను తినడం వల్ల జీర్ణశక్తి, కాలేయ పనితీరు మెరుగవుతుంది. దంతాలు, ఎముకలు బలపడతాయి. రోగనిరోధకశక్తి కూడా పెరుగుతుంది. ఇందుకోసం సొర, బీర, బెండ కూరగాయలతో పాటు, జామ, అవకాడొ, ద్రాక్ష మొదలైన పండ్లు తినాలి.


పర్పుల్, నీలం: జ్ఞాపకశక్తి పెరుగుతుంది. గుండె, రక్తనాళాలు, మూత్రాశయాల ఆరోగ్యం మెరుగవుతుంది. ఇందుకోసం ద్రాక్ష, చిలగడదుంప, క్యాబేజీ, బీట్‌రూట్ తినాలి.

ఎరుపు: గుండె బలపడుతుంది. వ్యాధినిరోధకశక్తి పెరుగుతుంది. కణ ఉత్పత్తి పెరుగుతుంది. అ?ధిక రక్తపోటు తగ్గడంతో పాటు చర్మపు ఆరోగ్యం మెరుగవుతుంది. ఇందుకోసం రెడ్ క్యాప్సికం, టమాటా, పండు మిరప, చెర్రీ తినాలి.

పసుపు, నారింజ: కీళ్లు, కణజాలాలు, మృదులాస్థి మెరుగుపడతాయి. చర్మపు కొల్లాజెన్ వృద్ధి చెందుతుంది. ఇందుకోసం ఎల్లో క్యాప్సికం, ఆరెంజ్, ఎల్లో జుకినీ, అరటి, దోసపండు తినాలి.

తెలుపు, గోధుమ రంగు: పెద్దపేగులు, పొట్ట ఆరోగ్యం మెరుగవుతుంది. అల్సర్లు తగ్గుతాయి. అసిడిటీ అదుపులోకొస్తుంది. ఇందుకోసం వెల్లుల్లి, ఉల్లి, బంగాళాదుంపలు, చామ దుంపలు తినాలి.

# చలికాలంలో ఈ ఆహారంతో ఆరోగ్యం పదిలం



చలికాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లు, దగ్గు, జలుబు వంటివి వేధిస్తుంటాయి. ఈ సీజన్‌లో అధిక కొవ్వు, అల్ట్రా ప్రాసెస్డ్ ఆహారం తీసుకుంటే ఊబకాయ ముప్పుతో పాటు పలు ఆరోగ్య సమస్యలు వెంటాడతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చలికాలం ఆపై పండగ సీజన్‌తో స్వీట్లు సహా ఇష్టమైన వంటకాలను అధికంగా తీసుకోవడం ద్వారా అజీర్తి, మలబద్ధకం వంటి సమస్యలు ఎదురవుతాయని న్యూట్రిషన్ కన్సల్టెంట్ డాక్టర్ మేఘనా పసి పేర్కొన్నారు. ఈ కాలంలో ఇంటిలో తయారుచేసిన స్వీట్స్‌ను పరిమితంగా తీసుకుంటే మేలని చెబుతున్నారు.

ఇంట్లో తయారుచేసుకునే స్వీట్స్‌లో రిఫైన్డ్ షుగర్స్, ఆర్టిఫిషియల్‌గా జోడించే పదార్దాలు, ప్రిజర్వేటివ్‌లు ఉండకపోవడంతో ఆరోగ్యానికి హాని కలగదు. హైడ్రోజనేటెడ్ ఆయిల్స్‌ను కూడా దూరం పెట్టినట్టవుతుంది. ఇక రిఫైన్డ్ షుగర్‌కు బదులు తాజా పండ్ల రసం, డేట్స్, తేనె, బెల్లం వంటి ఇతర ఆరోగ్యకర ప్రత్యామ్నాయాలను వాడాలని న్యూట్రిషనిస్టులు సూచిస్తున్నారు. ఓట్స్ రబ్డి, యాపిల్ ప్యాన్‌కేక్స్, లౌకి హల్వా, యాపిల్ ఖీర్, డేట్స్, నట్స్ రోల్, అంజీర్ రోల్, రాగి లడ్డు వంటి స్వీట్స్ మేలని డాక్టర్ పసి చెప్పుకొచ్చారు.

మైదాకు ప్రత్యామ్నాయంగా మిల్లెట్ ఫ్లోర్, గోధుమ పిండిని వాడాలని ఫలితంగా ఫైబర్‌తో పాటు అదనంగా ఆహారంలో విటమిన్లు, మినరల్స్‌ను జోడించవచ్చని చెబుతున్నారు. శరీరానికి అవసరమైన తక్షణ శక్తిని సమకూర్చడంతో పాటు ఆరోగ్యకర కొవ్వుల కోసం బాదం, జీడిపప్పు వంటి నట్స్ తీసుకోవాలి. పోషకాలతో కూడిన సమతులాహారాన్ని మితంగా తీసుకోవడం ద్వారా చలికాలంలో ఆరోగ్యకరంగా, రోజంతా చలాకీగా ఉండవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

# బరువు తగ్గడానికి ఇదొక సులువైన మార్గం!



మొలకెత్తిన విత్తనాల్లో పీచుపదార్థం అధికంగా ఉంటుంది. దీని వల్ల బరువు తగ్గాలనుకునేవారు ప్రతి రోజూ వీటిని తింటే మంచిది. వంద గ్రాముల మొలకెత్తిన గింజలు తింటే.. వంద కేలరీలు వస్తాయి. పైగా తిన్న ఈ ఆహారం సులువుగా జీర్ణం అవుతుంది. మొలకెత్తిన గింజల్ని సూపర్ ఫుడ్ అని పిలుస్తారు. ఇందులో ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్ పుష్కలం.

డయాబెటిస్ ఉండే వాళ్లు వీటిని తినొచ్చు.

కడుపులో ఎలాంటి సమస్య రాదు. మన దినచర్యలో భాగం చేసుకుంటే కొవ్వుపదార్థం పెరగదు.

శరీరంలో ఉండే టాక్సిన్స్‌ను పోగొట్టే గుణం వీటికి ఉంది. దీని వల్ల కడుపు శుభ్రం అవుతుంది. ముఖ్యంగా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.


కంటికి సంబంధించిన సమస్యలు దరిచేరవు.

వీటిలో ఉండే సి విటమిన్ ఉంటుంది. ఇది జుట్టు పెరుగుదలకు ఉపయోగపడుతుంది.

గర్భిణులు తినాల్సిన ముఖ్యమైన ఆహారం ఇది. బిడ్డకు శక్తి ఇవ్వటంతో పాటు గర్భిణి ఆరోగ్యానికెంతో మంచిది.

విటమిన్– బి ఉండటం వల్ల చర్మం మృదువుగా తయారవుతుంది. యంగ్‌లుక్ ఉంటుంది.

# ఉదయాన్నే ఖర్జూరం తింటే ఎన్ని ఉపయోగాలో..!



ఖర్జూరం బలవర్ధకమైన ఆహారమనే విషయం మనందరికీ తెలిసిందే! అయితే ఈ పండులోని పోషకాల నుంచి పరిపూర్ణ లాభం పొందాలంటే, వాటిని ఉదయాన్నే తినడం అలవాటు చేసుకోవాలి.

ఐరన్: ఖర్చూరాల్లో ఐరన్ ఎక్కువగా ఉ ంటుంది. అనీమియాను నివరించడంతో పాటు, శరీరంలో రక్తప్రసరణ మెరుగ్గా ఉండాలంటే ఖర్జూరాలు తింటూ ఉండాలి.

అలసట: పొద్దునే ఆవరించే అలసట, నిస్సత్తువలు దూరం కావాలంటే ఉదయాన్నే ఖర్జూరాలు తినాలి.

పోషకాలు: ఖర్జూరాల్లో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. అధిక రక్తపోటుతో బాధపడేవారికి వీటితో ఫలితం ఉ ంటుంది.

ఎముకలు దృఢం: ఖర్జూరాల్లో విటమిన్ సితో పాటు, మెగ్నీషియం, క్యాల్షియం, ఫాస్ఫరస్ లాంటి ఎముకల దృఢత్వానికి తోడ్పడే పోషకాలన్నీ ఉంటాయి.

చెడు కొలెస్ట్రాల్: ఖర్జూరాలు శరీరంలో చెడు కొలెస్ట్రాల్ మోతాదును తగ్గించడం ద్వారా గుండెకు రక్షణ కల్పిస్తాయి.

# వాన పడుతుందని విద్యార్థులను ముందుగానే పంపేశారు



▶▶ చంద్రయ్యపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సిబ్బంది నిర్వాకం.

▶▶ మారుమూల గ్రామం కావడమే పాపమా..

**నర్సంపేట, నేటిధాత్రి:**

నర్సంపేట మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు వర్షం గండంగా మారింది. మంగళవారం మధ్యాహ్నం నుండి ఒక్కో చినుకు మాత్రమే గ్రామంలో పడుతున్నది. కానీ పాఠశాల సిబ్బంది మాత్రం వర్షం పడుతుందనే కారణంతో పాఠశాల నుండి సుమారు ఒక గంట సమయం ముందుగానే విద్యార్థులను ముందుగానే వారి వారి ఇండ్లల్లోకి పంపించేశారు. ప్రభుత్వ పాఠశాలలను రక్షించాలని ఉద్దేశంతో అలాగే ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని రాష్ట్ర ప్రభుత్వం తెలుపుతున్నప్పటికీ కొన్ని పాఠశాలల్లో బోధన పట్ల నమ్మకం లేని తల్లిదండ్రులు ఇప్పటికే ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో నిరుపేద కుటుంబాలు ప్రైవేట్ పాఠశాలలకు పంపించలేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఉన్నత విద్య అందుతుందని పంపుతున్నారు కానీ వారి నమ్మకాన్ని ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ నిరుపేద విద్యార్థుల విద్య పట్ల బురద చల్లుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు ఇందుకు ఉదాహరణ చంద్రయ్యపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల నిదర్శనం. ఇప్పటికే ఈ పాఠశాల మన ఊరు మనబడి కార్యక్రమంలో అభివృద్ధి జరిగింది. కానీ ఆ పాఠశాల వ్యవస్థలో ఉందని వర్షం బాగా పడుతుందని కుంటు సాకుతో ప్రధానోపాధ్యాయుడు రఘునాయక్ విద్యార్థులను మధ్యాహ్నం 3-30 గంటలకే పంపించేశారు.

**వర్షం బాగా కొడుతుంది, భవనం శిబిరా వ్యవస్థలో ఉంది.**

**పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రఘునాయక్ వివరణ**

చంద్రయ్యపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులను సమయానికంటే ఒక గంట ముందుగానే వారి వారి పిల్లలకు పంపించి పాఠశాలలను మూతవేశారు. అటుగా వెళుతున్న నేటి ధాత్రి ప్రతినిధికి జరిగిన విషయం కంటపడటంతో విద్యార్థులను మందలించగా వర్షం కొడుతుందని సార్లు మమ్మల్ని ఇంటికి పంపేశారు అని విద్యార్థులు తెలిపారు. ఈ విషయం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివరణ కోరగా గ్రామంలో వర్షం బాగా పడుతుంది. భవనం శిథిలా వ్యవస్థలో ఉన్నది. అందుకే పిల్లల్ని పంపించేశాము. రేపటినుండి సమయపాలన పాటిస్తూ పిల్లల్ని పంపిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు తల్లిదండ్రులు మాట్లాడుతూ చంద్రయ్యపల్లి గ్రామంలో సాయంత్రం 5 గంటల వరకు కూడా వర్షం పడలేదని తెలిపారు. పాఠశాలలో విధులు నిర్వహించే ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా సెల్ఫోన్లతో కాలయాపన చేస్తూ మా విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మా గ్రామం మండలానికి చివరి మారుమూల గ్రామం కావడంతో మండల జిల్లా విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం మా పాఠశాలకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని వారు కోరారు.



పాఠశాలకు తాళం వేసి వెళ్లిన దృశ్యం




చంద్రయ్య పల్లి ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల.

# హనుమాన్ దేవాలయం లో ప్రత్యేక పూజలు

▶▶ గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

▶▶ మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు





**నిజాంపేట: నేటిధాత్రి:**

గత ఎన్నికల ముందు మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే గా మైనంపల్లి రోహిత్ రావు గెలవాలని కోరుకున్నామని కోరుకున్నట్లుగానే ఎమ్మెల్యేగా గెలిపొందరని అందుకే స్వామివారిని దర్శించుకుకోవడానికి వాచ్చమన్నారు.. ఈ మేరకు నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్ గ్రామం లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుకున్న కోరికలు తీర్చే అంజన్నాను మనస్ఫూర్తిగా దర్శించుకున్నాన్నారు. ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తొందరలోనే రుణమాఫీకి ప్రతిపాదనలు సిద్ధం అవుతున్నాయన్నారు. అనంతం గ్రామానికి చెందిన తాడం సాయికుమార్ అనారోగ్యంతో ఉన్నందున ఆయన తండ్రి మల్లేశం కు 3 లక్షల రూపాయల ఎల్వోసి చెక్కును అందజేశారు. అనంతరం గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల ను మధ్యాహ్నం సందర్శించి పిల్లలతో పాటు భోజనం చేశారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చౌదరి ప్రభాతరావు, పంజా మహేందర్, మారుతి,నసీరుద్దీన్, దేశెట్టి సిద్దారములు, ఆకుల బాలయ్య ,మహేష్ ,అందే స్వామి, సత్యనారాయణ, లక్ష్మణ్ గౌడ్, వెంకట్ గౌడ్, గుమ్మల అజయ్, లక్ష్మణ్ తదితరులున్నారు.

# మదనాపురం పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

**వనపర్తి నేటిధాత్రి:**



మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని అరికట్టాలని డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టాలని మదనాపురం ఎస్ఐ శేఖర్ రెడ్డి పోలీస్ సిబ్బంది ని జిల్లా ఎస్పీ శ్రీమతి కే రక్షితమూర్తి ఆదేశించారు. జిల్లా ఎస్పీ మదనాపురం పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు పోలీస్ స్టేషన్లో రికార్డులు ఫైల్స్ ను పరిశీలించారు బాధితులు 100 కాల్ చేస్తే వెంటనే సంఘటన స్థలానికి చేరు కోవాలని పోలీసుల కు సూచించారు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. దొంగతనాలు జరగకుండా నిఘా ఏర్పాటు చేయాలని పోలీసులకు సూచించారు

# ఈరోజు భారతీయ జనతా పార్టీ భద్రాచలం కిసాన్ మోర్చా మండల కమిటీ



**భద్రాచలం, నేటిదాత్రి:**

ఆధ్వర్యంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక మండల రెవెన్యూ అధికారికి వినతి పత్రం ఐదు డిమాండ్స్ పై ఇవ్వటం జరిగినది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కమిటీల పేరుతో కాలయాపన చేయటాన్ని బిజెపి కిసాన్ మోర్చా తీవ్రంగా నిరసిస్తుంది. ఇది యావత్ తెలంగాణలో రైతులను మోసం చేయడమేనని బిజెపి భావిస్తుంది. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఎటువంటి ఆంక్షలు లేకుండా 2 లక్షల రూపాయల వ్యవసాయ రుణాన్ని తక్షణం మాఫీ చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టో కట్టుబడి రైతు భరోసా పేరుతో సాగు చేస్తున్న ప్రతి ఎకరాకు రైతు భరోసా క్రింద ఖరీఫ్. రబీ. సీజన్ కలుపుకొని 15 వేల రూపాయల ఆర్థిక తోడ్పాటును అందించాలి. కౌలు రైతులకు సైతం ఎన్నికల సమయంలో ప్రభుత్వం చెప్పిన విధంగా సంవత్సరానికి 15 వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించాలి. వ్యవసాయ కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని సంవత్సరానికి 12000 రూపాయలు చొప్పున వెంటనే అమలు చేయాలి. తెలంగాణలో ప్రధానమంత్రి పంటల బీమా యోజన వెంటనే అమలు చేయాలి. వెంటనే ఈ ప్రభుత్వం స్పందించకపోతే రైతులు తరపున ఉద్యమానికి సిద్ధంగా ఉంది. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజా ధర్మారావు (ధర్మా ) ,మండల అధ్యక్షులు మునిసెట్టి రామ్మోహన్రావు, సీనియర్ నాయకులు నిడదవోలు నాగబాబు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సుంకర మోహన్ కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శులు చెలుబోయిన వెంకన్న, ముత్యాల శ్రీనివాస్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీహరి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు. మండల ఉపాధ్యక్షులు, సూరత్ సుదర్శన్, మండల కార్యదర్శిలు కెల్లా అప్పారావు, షేర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుకు వాస్తు దోషమట..!



**హుజురాబాద్, నేటిధాత్రి:** శాసనసభ ఎన్నికలు జరిగి ఆరు నెలలు దాటిన ఎన్నికైన ప్రజాప్రతినిధి నేటికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అడుగుపెట్టలేకపోయారు. ఎలాగైనా దానిలో అడుగు పెట్టాలనే ఉద్దేశంతో వాస్తు పండితులను ఆశ్రయించారు. క్యాంపు కార్యాలయానికి వాస్తు దోషం ఉందని వాస్తు పండితులు తెలపడంతో దానికి మెరుగులు దిద్దే పనిలో అధికారులు బిజీ అయ్యారు. ఎంతో ప్రజాధనాన్ని వెచ్చించి నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వాస్తు పేరుతో గత ఎమ్మెల్యే కాంపౌండ్ వాల్ ను ధ్వంసం చేసి వేరే చోట నిర్మించిన విషయం తెలిసిందే.! మళ్లీ ఆ తర్వాత ఎన్నికైన శాసనసభ్యుడు గతంలో వాస్తు దోషము ఉండడం వల్లే తిరిగి ఎమ్మెల్యేగా గెలవలేదని తాను అందులోకి వెళితే తనకు కూడా దోషం పట్టుకుంటుందని గట్టిగా నమ్మాడు. ఇంకేముంది వాస్తు పండితుల సూచనల మేరకు ప్రధాన ద్వారంకు ఎదురుగా ఉండే గుమ్మటాన్ని తొలగించే పనిని అధికారులకు అప్పగించారు. ఆర్ అండ్ బి అధికారులకు పురమాయించగా నిధులు లేకపోవడంతో రెవెన్యూ అధికారులకు తిరిగి పనిని బదిలీ చేశారు, వారు సిబ్బందిని ఏర్పాటు చేసి గుమ్మటాన్ని రెండు పిల్లర్లను తొలగించే పనిలో బిజీ అయ్యారు. ఈ విషయం రోడ్డు గుండా అటు ఇటు వెళ్లే వారికి కంటపడడంతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వాస్తు ప్రకారం లేదంటూ ధ్వంసం చేస్తున్నారని ముమ్మర ప్రచారంకు తెర లేపారు. అయితే ప్రజాధనంతో నిర్మించిన ప్రభుత్వ భవనాన్ని ఎవరు ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన దానిలో ఉండాల్సింది పోయి వారి సొంత భవనం వలే మార్పులు చేర్పులు చేసుకోవడం, తిరిగి ప్రజాధనాన్ని వృధా చేస్తుండడంతో ప్రజలు దానిని గమనిస్తూ ఆశ్చర్యానికి గురవుతున్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా కాపాడాల్సిన ప్రజా ప్రతినిధులు, అధికారులే యదేచ్ఛగా మూఢనమ్మకాల, వాస్తు పేరుతో శాశ్వత పక్కా భవనాలను ధ్వంసం చేస్తూ మళ్ళీ నిర్మిస్తూ డబ్బులు వృధా చేయడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

# మల్లాపూర్ గ్రామంలో విషాదం

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:**



తంగళ్ళపల్లి మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన రాజేష్ గుండె పోటుతో మరణించాడు తెలిసిన సమాచారం ప్రకారం నిరుపేద కుటుంబానికి చెందిన రాగేల రాజేష్ గత పది సంవత్సరాలుగా జీవనోపాధి నిమిత్తం గల్ఫ్ కు వెళ్లారు గత ఆరు నెలలుగా సొంత మల్లాపూర్ గ్రామంలో ఉంటూ జీవనం సాగిస్తున్నాడు అతడికి భార్య కొడుకు ఉన్నారు ఇంటిలో పెద్దదిక్కు కోల్పోవడంతో కుటుంబం శోక సముద్రంలో మునిగిపోయారు దయచేసి వారికి సంబంధించిన ఏమైనా ఉంటే ప్రభుత్వ పరంగా తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు

# అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని మంత్రి సీతక్క ను కలిసిన అంగన్వాడీలు

▶▶ రెండు లక్షలకు ఫైల్ రెడీ అవుతుంది అని సీతక్క హామీ.

**ములుగు, నేటిధాత్రి:**






ములుగు :- 65 సంవత్సరాల పైబడిన అంగన్వాడీ టీచర్లుకు 2 లక్షలు, హెల్పర్ కు లక్ష రూపాయలు, జీతంలో సగం పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నాలుగో రోజు చేరాయి. ములుగు కలెక్టర్ ఆఫీస్ కు వచ్చిన సీతక్క ను అంగన్వాడీ లు వెళ్లి కలిసి వినతిపత్రం ఇచ్చారు. సీతక్క స్పందించి మీకు రెండు లక్షలు పెంచడానికి ఆర్థిక శాఖ దగ్గర ఫైల్ అప్రూవల్ అవుతుంది అని ఆమె తెలిపారు. కానీ కొత్త జీ ఓ వచ్చే వరకు పాత జీ ఓ ప్రకారం చేస్తున్న రిటైర్మెంట్ ప్రక్రియ ను అపాలి అని తాజా గా జూన్ 29 న విడుదల చేసిన మెమో నెంబర్ 1334 ను ఉపసంహరించుకొని 65 సంవత్సరాలు దాటిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకునే విధంగా ఆదేశాలు జారీ చేయాలి అని మంత్రి సీతక్క ను అంగన్వాడీ లు కోరారు. అదేవిధంగా జీతం లో సగం పెన్షన్ గా ఇవ్వాలి అని కూడా అంగన్వాడీ లు మంత్రికి విన్నవించుకున్నారు. ఆ తరువాత దీక్ష శిబిరం వద్దకు డి డబ్ల్యూ ఓ స్వర్ణలత లెనినా, సీడీపీఓ లు హేమలత, ముత్తమ్మ, శిరీష వచ్చి దీక్ష విరమించాలని కోరారు. అంగన్వాడీ యూనియన్ నాయకులు మాట్లాడుతు మెమో నంబర్ 1334 ను ఉపసంహరించుకొని 65 సంవత్సరాలు దాటిన వారిని కొత్త జీ ఓ వచ్చే వరకు దీక్షలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్,అంగన్వాడి టీచర్లు సరోజన,సమ్మక్క, ప్రేమకుమారి, వెంకటరమణ,రామకృష్ణ,రత్న కుమారి, విజయలక్ష్మి, సుశాంతల, రమాదేవి,రాజమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 76వ జాతీయ విద్యార్థి దినోత్సవం




**సిరిసిల్ల (నేటి ధాత్రి):**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా ఘనంగా ఏబీవీపీ జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ అక్కెం నాగరాజు మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జూలై 9 నా 1949 ఆనాటి నుండి విద్యార్థులకు జాతీయ భావాలు నేర్పుతూ జాతీయ పునర్నిర్మాణం కోసం పరితపిన్చే ఏకైక సంఘం ఏబీవీపీ. నేషన్ ఫస్ట్ సెల్ఫ్ నెక్స్ట్ అనే స్లోగన్ తో ముందుకు వెళ్తూ ఎన్నెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ విద్యార్థులలో నైపుణ్యం పెంచడానికి ఎన్నెన్నో కార్యక్రమాలు ముందుకు తీసుకొస్తున్న ఏకైక సంస్థ విద్యార్థి పరిషత్. అదేవిధంగా తెలంగాణ ప్రాంతం లో 42 మంది విద్యార్థి పరిషత్ కార్యకర్తలు అమరులైన కూడా క్షణం క్షణం మా కణం కణం భరతమాతకే సమర్పణం అంటూ సాగే విధంగా కళాశాలల నుండి విశ్వవిద్యాలయంలో విద్యారంగ సమస్యను పరిష్కారం కై ముందుండి పోరాడే విద్యార్థి పరిషత్ అని ఏబీవీపీ అని చెప్పుకోవచ్చన్నారు. విద్యార్థి శక్తి జాతీయ శక్తి అనే విధానంతో ముందుకు పోతున్న విద్యార్థి సంఘం ఏబీవీపీ అని, భారతదేశాన్ని విశ్వ గురువుగా ముందుకు తీసుకెళ్లడానికి ఏబీవీపీ పాత్ర ఎంతో ఉందనీ తెలియజేయడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ కరీంనగర్ లా ఫోరమ్ కన్వీనర్ సమానపెల్లి ప్రశాంత్, శ్రీనివాస్, మధు, ధనుష్, శ్రవణ్, గౌతమ్, వికాస్, అభి తదితరులు పాల్గొన్నారు.

# బాలికల గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం ఏర్పాటు

▶▶ మండల వైద్యాధికారి డాక్టర్ మౌనిక.



**చిట్యాల, నేటిదాత్రి:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని వెలుగు గురుకులం పాఠశాలలోని ఎస్సీ హాస్టల్ , మరియు బీసీ హాస్టల్ లో మంగళవారం రోజున ఉచిత వైద్య శిబిరాన్ని మండల వైద్యాధికారి డాక్టర్ మౌనిక ఆదేశాల మేరకు నిర్వహించినట్లు సబ్ సెంటర్ ఏఎన్ఎం సుమలత తెలిపారు. ఈ కార్యక్రమానికి సబ్ సెంటర్ డాక్టర్ రాకేష్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండ విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, మలేరియా, డెంగ్యూ, డయేరియా లాంటి వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు వహించాలని, వేడి వేడి ఆహార పదార్థాలను మాత్రమే తినాలని, కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, ఈగలు, దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం 136 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా.. ఐదుగురి జ్వర పీడితులను గుర్తించి వారి నుండి రక్త నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపినట్లు డాక్టర్ రాకేష్, తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు గురుకులం ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి, ఎస్సీ హాస్టల్ బీసీ హాస్టల్ వార్డెన్లు వేణు సింగ్, సతీష్, పి హెచ్ ఎన్ సారిల్ల , సూపర్వైజర్ రాజేందర్, ఏఎన్ఎంలు జయలత, పద్మ,ఆశ వర్కర్ మానస, తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కాలనీలో దంపతుల ఆత్మహత్య

**నేటిధాత్రి, వరంగల్**



వరంగల్ తూర్పు, లేబర్ కాలనీలో నివాసం ఉండే స్వప్న చరణ్ అనే దంపతులు వారి ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన లేబర్ కాలనీలో కలకలం రేపింది. ఆత్మహత్య చేసుకున్న దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్యకు సంబందించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మిల్స్ కాలనీ సీఐ మల్లయ్య, ఎస్ఐ చందర్, శ్రీకాంత్ లు తక్షణమే స్పందించి, మృతుల పిల్లలకు 15వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడమే కాకుండా, వారి బాగోగులను సైతం చూసుకుంటూ పిల్లలు ఎంతవరకు చదువు కోవాలనుకున్నా కూడా, వారిని చదివిస్తానని భరోసా ఇచ్చిన మిల్స్ కాలనీ సీఐ.. పోలీస్ అధికారుల్లో కూడా మానవత్వం ఉంటుంది అని మిల్స్ కాలనీ పోలీసులు నిరూపించారు.







## పాన్‌వరల్డ్ సూపర్‌స్టార్ ప్రభాస్.. స్పిరిట్ కోసం హాలీవుడ్ విలన్?

ప్రభాస్ 'కల్కి 2898ఏడీ' స్పీడ్ మామూలుగా లేదు. ఇప్పటికే వెయ్యికోట్ల మార్క్‌కు చేరవగా వచ్చేసింది. మరి ఈ వేగానికి బ్రేక్ ఎక్కడ పడుతుందో ఇప్పుడైతే ఎవరికీ క్లారిటీ లేదు. ఈ ప్రయాణంలో ఎన్ని రికార్డులు బద్దలవుతాయో కూడా చెప్పలేం. ఇప్పటికే పాన్ ఇండియా సూపర్‌స్టార్‌గా ఎదిగిన ప్రభాస్, 'కల్కి 2898ఏడీ' దెబ్బకి పాన్‌వరల్డ్ సూపర్‌స్టార్‌గా మారారని పలువురు అభిప్రాయపడుతున్నారు. అందుకేనేమో దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా తన 'స్పిరిట్' సినిమాను పాన్ వరల్డ్ స్థాయిలో తెరకెక్కించేందుకు సన్నాహాలు మొదలుపెట్టారు. ఈ సినిమా బడ్జెట్ మూడొందల కోట్ల పైనే అని తెలుస్తున్నది. టి.సిరీస్, భద్రకాళి ప్రొడక్షన్స్ కలిసి నిర్మించనున్న ఈ పాన్ వరల్డ్ సినిమాలో విలన్‌గా హాలీవుడ్ స్టార్ విలన్ లీ డాంగ్ సిక్‌ని తీసుకునేదుకు నిర్ణయించారట. అప్పుడే ఆయనతో సంప్రదింపులు కూడా మొదలయ్యాయని సమాచారం. ట్రైన్ టూ బూసాన్, మార్వెల్ సిరీస్ ఎటర్నల్ సినిమాల ద్వారా ఈ సౌత్ కొరియన్ యాక్టర్ ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సినిమా కథ ఇంటర్నేషనల్ స్థాయిలో ఉంటుందట. అందుకే హాలీవుడ్ నటులపై దృష్టిసారించారు సందీప్‌రెడ్డి వంగా.

ఇందులో ప్రభాస్ రెండు భిన్న కోణాల్లో కనిపిస్తారట. అందులో ఒకటి రఫ్ అండ్ రగ్గడ్‌గా ఉంటే.. రెండోది ట్రస్టైలిష్‌గా ఉంటుందట. ఇందులో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్‌ఆఫీసర్‌గా కనిపిస్తారని గతంలో సందీప్‌రెడ్డి చెప్పారు. మరి ఈ రెండు గెటప్పుల్లో పోలీస్ గెటప్ దేనిదో తెలియాల్సివుంది. ఇందులో ప్రభాస్‌ది డ్యూయెల్ రోలా? లేక ఒకే పాత్రలో రెండు పార్శ్వాలుంటాయా? అనే విషయంలో కూడా క్లారిటీ రావాల్సివుంది. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుపుకుంటున్న ఈ సినిమా ఈ ఏడాది చివర్లో సెట్స్‌కి వెళ్లే అవకాశం ఉంది.



# అప్పుడు ప్రభాస్.. ఇప్పుడు మహేశ్ బాబు..

29 ఎ తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు ఉన్న అతికొద్ది మంది సీనియర్ యాక్టర్లలో ఒకరు నాజర్ ఈ టాలెంటెడ్ లెజెండరీ యాక్టర్‌కు సంబంధించిన ఆసక్తికర వార్త నెట్టింట వైరల్ అవుతోంది. బాహుబలి సినిమా టైంలో ప్రభాస్‌కు, ఆర్‌ఆర్‌ఆర్ టైంలో జూనియర్ ఎన్టీఆర్, రాంచరణ్‌కు ట్యూటర్‌గా వ్యవహరించిన నాజర్ ఇప్పుడు మరో పాన్ ఇండియా సినిమాకు పనిచేయబోతున్నాడన్న వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఇంతకీ ఆ సినిమా ఏంటో ఇప్పటికే అర్థమై ఉంటుంది. టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు ఎస్ఎస్ రాజమౌళి నుంచి రాబోతున్న గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 (%యూవీదీ% 29). ఈ చిత్రంలో మహేశ్ బాబు పాత్ర డైలాగ్ డెలివరీ మాండలికం, పదాల ఉచ్చరణ వంటి అంశాలను నాజర్ దగ్గరుండి చూసుకోబోతున్నారన్న వార్త ఒకటి ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా ఇంటర్నేషనల్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో రాబోతున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో హాలీవుడ్ స్టార్‌తో వివిధ భాషలకు చెందిన నటీనటులు కనిపించబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. ఈ మూవీలో ఎక్కువ భాగం అమెజాన్ ఫారెస్ట్‌లో షూట్ చేయబోతున్నారని వార్తలు వస్తుండగా.. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ చిత్రాన్ని 2027 మొదటి త్రైమాసికంలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని జక్కన్న టీం ప్లాన్ చేస్తుంది. ఇక ఈ సినిమా కోసం మహేశ్ బాబు ఇప్పటికే లాంగ్ హెయిర్‌తో స్టైలిష్ లుక్‌లోకి మేకోవర్ అయ్యాడని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు.



## కమల్‌హాసన్ భారతీయుడు 2 బుకింగ్స్ షురూ ..?

కమల్‌హాసన్ టైటిల్ రోల్ పోషిస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ఫ్రాంచైజీ మూవీ ఇండియన్ 2 స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం జులై 12న తమిళం, తెలుగుతోపాటు పలు ప్రధాన భారతీయ భాషల్లో వరల్డ్ వైడ్‌గా గ్రాండ్‌గా విడుదలవుతుంది. తెలుగులో భారతీయుడు 2గా విడుదల కానుంది. అయితే విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో అడ్వాన్స్ బుకింగ్స్ న్యూస్ ఒకటి తెరపైకి వచ్చింది. ఇప్పటికే ప్రమోషన్స్‌లో భాగంగా కమల్ హాసన్ టీం. తాజా టాక్ ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో భారతీయుడు 2 బుకింగ్స్‌కు సంబంధించి అప్‌డేట్ వచ్చేసింది. తాజా సమాచారం ప్రకారం ఇవాళ సాయంత్రం నుంచి బుకింగ్ షురూ కానున్నాయట. మరి మేకర్స్ అధికారికంగా ఏదైనా వార్త అందిస్తారనేది చూడాలి. టికెట్స్ ధరలపై (స్పెషల్ షోలు) కూడా ప్రభుత్వ నిర్ణయం ఎలా ఉండబోతున్నాయన్నది తెలియాల్సి ఉంది. అవినీతి, లంచం వంటి ఇంట్రెస్టింగ్ కథాంశాల చుట్టూ తిరిగే ఈ మూవీలో ఎస్‌జే సూర్య, బాబీ సింహా, సిద్దార్థ్, సముద్రఖని, లెజెండరీ కమెడియన్ బ్రహ్మానందం, మధుబాల, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్, కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ -రెడ్ జియాంట్ మూవీస్‌పై ఉదయనిధి స్టాలిన్-సుభాస్కరన్ తెరకెక్కిస్తున్నారు. ప్రభాస్ నటించిన కల్కి 2898 ఏడీ సూపర్ హిట్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతున్న నేపథ్యంలో భారతీయుడు 2 సక్సెస్ అవ్వాలంటే మౌత్ టాక్ మరింత స్ట్రాంగ్‌గా ఉండాల్సిందే. మరి ప్రేక్షకుల రియాక్షన్ ఎలా ఉంటుందనేది సర్వత్రా ఆసక్తికరంగా మారింది.




# రేపే రెడీగా ఉన్నారా

## తంగలాన్ న్యూస్ షేర్ చేసిన మాళవికా మోహనన్

కోలీవుడ్ స్టార్ హీరో చియాన్ విక్రమ్ కాంపౌండ్ నుంచి రాబోతున్న సినిమాల్లో ఒకటి తంగలాన్ పా రంజిత్ దర్శకత్వంలో హిస్టారికల్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో మలబార్ సోయగం



మాళవికా మోహనన్, పార్వతి తిరువొత్తు ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. విక్రమ్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ట్రైలర్ అప్‌డేట్ రానే వచ్చింది. తంగలాన్ ట్రైలర్ రేపు లాంచ్ కాబోతుందని తెలియజేసింది మాళవికా మోహనన్. ఈ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే లాంఛ్ చేసిన తంగలాన్ గ్లింప్స్‌తో ఈ సినిమా బంగారం, రక్తం, కన్నీటి చుట్టూ సాగే కథగా అడ్వెంచరస్ స్టోరీ నేపథ్యంలో ఉండనుందని క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్. తంగలాన్ నుంచి రిలీజ్ చేసిన విక్రమ్, మాళవికా మోహనన్ ఫస్ట్ లుక్ పోస్టర్లు సినిమాపై క్యూరియాసిటీ అమాంతం పెంచేస్తున్నాయి. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్)లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా వస్తోన్న ఈ చిత్రంలో పశుపతి, డానియెల్ కల్టగిరోన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. విక్రమ్ కెరీర్‌లోనే తంగలాన్ ల్యాండ్ మార్క్ సినిమాగా నిలువనుందని ఇప్పటివరకు రిలీజ్ చేసిన రషెస్ చెప్పకనే చెబుతున్నాయి. ఇక ఈ సినిమాలో విక్రమ్ తన పాత్రకు న్యాయం చేసేందుకు ఎంత ప్రాణం పెట్టాడో తెలియజేస్తూ.. రిలీజ్ చేసిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్, నీలమ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై కేఈ జ్ఞానవేల్ రాజా తెరకెక్కిస్తుండగా.. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు




# రెండు పార్టులుగా సూర్య కంగువ

దేస్క్, నేటిధాత్రి:
కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తోన్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా కంగువ శివ దర్శకత్వం వహిస్తున్నాడు. సూర్య 42 ప్రాజెక్ట్‌గా వస్తోన్న కంగువలో బాలీవుడ్ భామ దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రం అక్టోబర్ 10న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది. కాగా తాజాగా నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా చేసిన కామెంట్స్ మూవీ లవర్స్‌ను ఎక్జయిటింగ్‌కు లోను చేస్తున్నాయి. ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. మేం పార్టు 1, పార్టు 2 కోసం కథ రాశాం. కొన్ని ఎక్జయిటింగ్ ఎలిమెంట్స్ ప్రేక్షకులు పార్టు 2ను ఫాలో అయ్యేలా చేస్తాయి. పార్టు 1 కోసం 185 రోజులు షూట్ చేశాం. 2025 చివరలో కానీ 2026 మొదట్లో కానీ పార్టు 2 సెట్స్‌పైకి వెళ్తుంది. 2027 వేసవిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నామని చెప్పుకొచ్చారు. ఇలా ఒకేసారి కంగువ పార్టు 1, పార్టు 2 అప్‌డేట్స్ రావడంతో అభిమానుల సంతోషానికి అవధులు లేకుండా పోతుంది. ఈ మూవీ గ్లింప్స్ వీడియో, పోస్టర్లు సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. టీజర్ గూస్ బంప్స్ తెప్పించే యాక్షన్ సన్నివేశాలతో సాగుతూ నెట్టింట క్యూరియాసిటీ పెంచుతోంది. కంగువ చిత్రాన్ని నైజాం ఏరియాలో పాపులర్ టాలీవుడ్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ విడుదల చేస్తోంది. ఈ చిత్రంలో బాబీ డియోల్ ఉధిరన్ పాత్రలో నటిస్తున్నాడు. కంగువను స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. 10 భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. 3డీ ఫార్మాట్‌లో కూడా సందడి చేయనుంది కంగువ. ఈ చిత్రానికి రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.















ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

# బుల్డోజర్లు పేదల మీదికేనా

## పీర్జాదిగూడ లాంటి కాలనీల లోనేనా...

## చిత్రపురిలో "రోహౌస్"ల మీదకు రావా!

## సర్వే నెంబర్ "327 పైకి"షేక్‌పేట్‌కు వెళ్లవా!



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

### ▸చిత్రపురిలో పెద్దల బాగోతం....షేక్ పేటలో రియల్ మాయాజాలం!

### ▸చిత్రపురిలో గద్దల వేషాలు.. షేక్ పేటలో రియల్ మోసాలు!

- ▸అప్పుడు తప్పు...ఇప్పుడు ఒప్పు! ▸పెద్దలకు గొడుగు...పేదలు దిగదుడుపు!
- ▸చిత్రపురిలో రో హౌస్‌లు. ▸షేక్ పేటలో చకచకా అప్పార్టుమెంట్లు.
- ▸ఫిర్జాది గూడలో బుల్డోజర్లు. ▸దోళ్ల ఇండ్లు కూల్చివేతలు. ▸చిత్రపురి మోసాలు పట్టవా!
- ▸షేక్ పేట కబ్జాలు మర్చిపోయారా! ▸చిత్రపురి భూమి కార్మికులకే అంటిరి.
- ▸ఆ భూములు కార్మికులకే చెందాలంటిరి. ▸ఎన్నికల మ్యానిఫెస్టోలో పెడితిరి.
- ▸కార్మికుల గోడు గాలికొదిలేస్తిరి. ▸సినీ పెద్దలు అందులో దూరిరి.
- ▸14 ఎకరాలు ఆక్రమించుకొనిరి. ▸పేద కార్మికులకు దక్కకుండా చేసిరి.
- ▸220 సినీ పెద్దలు కేక్‌ను కట్ చేసి పంచుకున్నట్లు పంచుకొనిరి.
- ▸చిత్రపురిలో రో హౌస్ ల పేర పాగా వేసిరి.
- ▸అప్పార్టుమెంట్లు కట్టాల్సిన చోట రో హౌస్ లు కట్టిరి.
- ▸"327 పైకి" ప్రభుత్వ భూమి అని చెప్పిందే రేవంత్ రెడ్డి.
- ▸మీడియా సమావేశాలు పెట్టి ప్రశ్నించిందే సిఎం. రేవంత్.
- ▸పిసిసి. చీఫ్‌గా వున్నప్పుడు నా చేతిలో అధికారం వుంటే ఆపేస్తానంటివి.
- ▸సిఎం అయ్యాక షేక్ పేట భూమి సంగతి మర్చిపోతివి.
- ▸అక్కడ అప్పార్టుమెంట్లు నిర్మాణం జరుగుతుండె.
- ▸శ్మశానాన్ని కూడా వదలకుండా కబ్జా కావట్టే.
- ▸అమ్మవారి గుడి స్థలం గుటుక్కున మింగవట్టే.
- ▸బోనాలకు కూడా జాగ లేకుండా చేయవట్టే.
- ▸అప్పనంగా కబ్జాలు చేసి అప్పార్టుమెంట్లు కట్టవట్టే.
- ▸"327 పైకి" సర్వే నెంబర్ లో 30 ఎకరాల పార్కుండాలే అంటివి.
- ▸అన్యాక్రాంతమౌతున్నా పట్టించుకోరా!

హైదరాబాద్,నేటిధాత్రి: రాజకీయ పార్టీలకు, నాయకులకు కొన్ని విచిత్రమైన లక్షణాలుంటాయి. ఏ పార్టీ నాయకుడైనా సరే...ఒక దశలో అందరూ ఒకేలా వ్యవహరిస్తుంటారు.తాను అధికారంలోకి రావాలన్నప్పుడున్నంత శ్రద్ద అదికారంలోకి వచ్చిన తర్వాత వుందు. అధికారంలోకి రావడానికి ఎన్నేళ్లైనా కష్టపడతారు. ఎన్ని సార్లు ఓడినా మళ్లీ మళ్లీ గెలుపుకోసం ప్రయత్నిస్తారు. ఒక్కసారైనా పాలకపక్షంలో ఉండాలని కోరుకుంటారు. ప్రజలను పాలించాలని కోరుకుంటారు. అందుకోసం ఎంతో శ్రమిస్తుంటారు. అలాంటి శ్రమనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా చేశారు. తాను ముఖ్యమంత్రి కావాలన్నదే తన కల అంటూ మొదటి నుంచి చెబుతూ వచ్చారు. ముందు తాను ఎమ్మెల్యే కావాలనుకున్నారు. తర్వాత పిపిసి. ప్రెసిడెంటు కావాలనుకున్నారు. అయ్యారు. ఇలా అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చారు. సిఎం కావాలని బలంగాకోరుకున్నారు. అయ్యారు. ఇ ంత వరకు బాగనే వుంది. కాని ఎన్నికల సమయంలో, ప్రతిపక్షంలో వున్నప్పుడు నిత్యం ప్రతి క్షణం ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ప్రయత్నిసార్తు. వాటి పరిష్కారానికి పోరాటం చేస్తారు. అలా సిఎం.రేవంత్ రెడ్డి వద్దకు కూడా ఆయన పిపిసి. అధ్యక్షుడుగా వున్న సమయంలో అనేక సమస్యలు ఆయన దృష్టికి వచ్చేవి. కాలుకు బలపం కట్టుకొని ఆయన తిరిగేవారు. కాని ఒక్కసారి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ కాలం మర్చిపోతారు. ఇది ఒక్క రేవంత్ రెడ్డి విషయంలోనే కాదు. అందరూ అలాగే వుంటారు. ప్రతిపక్షంలో వున్నప్పుడు ప్రజలను కలిసేందుకు సమయం వుంటుంది. కాని అధికారంలోకి వచ్చినప్పుడు జనాన్ని నేరుగా కలిసే సమయం వుండదు. తీరిక వుండదు. ప్రతిపక్షంలో వున్నప్పుడు ఇచ్చిన మాటలు గుర్తుండవు. కాకపోతే వారికి బాధితులైనా గుర్తు చేయాలి. మీడియా గుర్తు చేయాలి. అలాంటి సమస్యలే ఇక్కడ రెండు వున్నాయి.

**సిని రంగానికి చెందిన కార్మికుల జీవితాలు గత ముప్పై ఏళ్లుగా ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్లున్నాయి.**

ఒక అడుగు ముందుకు పడినట్లు కనిపించినా,మళ్లీ పది అడుగులు వెనక్కి పడుతుంటాయి. దాంతో కార్మిక లోకం పడే బాద అంతా ఇంతా కాదు. తమ సమస్యలు తీర్చాలంటూ గత పాలకుల ముందుకు ఎన్నిసార్లు తిరిగినా వాళ్లు పట్టించుకోలేదు. పైకి పెద్ద పెద్ద మాటలు చెప్పి,పేద వారి మీది మొసలి కన్నీరు కార్చిన బిఆర్ఎస్ పెద్దలు ఎవరూ పేదల పక్షాన నిలిచింది లేదు. పేద సినీ కార్మికులకు న్యాయం చేసింది లేదు. పైగా వారి జీవితాల్లో కొంత మంది బిఆర్ఎస్ నేతలే నిప్పులు పోశారు. తమకు సంబంధం లేని చిత్రపురిలో రోహౌస్‌లు కొట్టేశారు. పిట్ట పోరు, పిట్ట పోరు పిల్లి తీర్చిందన్నట్లు కార్మికులు తమ బాధలు చెప్పుకుంటే, పెద్దలతో చేతులు కలిపి, గత బిఆర్ఎస్ పెద్దలు రోహౌస్‌లలో పాగా వేశారు. కంచె చేను మేసినట్లు చేశారు. ఆ సమయంలో కార్మికులు తమ సమస్యలను కాంగ్రెస్ పార్టీ నాయకుల దృష్టికి పదే పదే తీసుకెళ్లారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చిత్రపురి కార్మికుల నిరసన కార్యక్రమాలకు హజ్రరై వారికి సంఘీబావం తెలిపారు. వారికి అండగా వుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికూడా వారు కలిసినప్పుడు భరోసా ఇచ్చారు. వారిని ఆదుకుంటామని మాట ఇచ్చారు. తాము అధికారంలోకి వస్తే కార్మికులకు న్యాయం చేస్తామని చెప్పారు. చిత్రపురిలో ఏ ఒక్క కార్మికుడికి అన్యాయం జరక్కుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పేదల భూమి పేదలకే చెందేలా చూస్తామన్నారు. పేద సినీ కార్మికుల జీవితాలలో వెలుగులు నింపుతామన్నారు. వారికి నీడ కల్పించే బాధ్యత తాము తీకుంటామని మాటిచ్చారు. అర్హులైన సినీ కార్మికులందరికీ ప్లాట్లు వచ్చేలా చేస్తామన్నారు. రోహౌస్‌లు లేకుండా చేస్తామన్నారు. వాటి కూల్చి వాటి స్థానంలో అప్పార్టుమెంట్లు కట్టిస్తామన్నారు. నిజానికి 628 జీవో ప్రకారం కూడా అదే జరగాలి. చిత్రపురిలో అసలు ప్రత్యేక ఇండ్లకు ఆస్కారమేలేదు. ఆ అవకాశమే లేదు. వేలాది మంది కార్మికులకు న్యాయం జరగాలంటే, వారి సొంతింటికల నెరవేరాలంటే అందరికీ ఫ్లాట్లు రావాలి. అంటే అక్కడ అప్పార్లుమెంట్ల నిర్మాణమే జరగాలి. ప్రభుత్వం ఇచ్చిన జీవోలో ఇదే విషయాన్ని సూటిగా, స్పష్టంగా చెప్పారు. కాని కొందరు పెద్దలు ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కారు. జిహెచ్ఎంసి అధికారులను తప్పుదోవ పట్టించారు. సినీ పెద్దలు 220 మంది చిత్రపురిలోని ఓ పద్నాలుగు ఎకరాలు ఆక్రమించుకున్నారు. రో హౌజ్‌ల కోసం భూమిని కేక్ పంచుకున్నట్లు పంచుకున్నారు. ఇండ్లు కట్టుకున్నారు. వాటిని ఎట్టి పరిస్థితుల్లో కూల్చేసి, కార్మికులకు న్యాయం చేస్తామన్నారు. మరి ఏమైంది? ఇంత వరకు చిత్రపురి మీద దృష్టిపెట్టింది లేదు. రో హౌస్‌ల మీద దృష్టిపెట్టింది లేదు. కార్మికులకు న్యాయంచేసింది లేదు. ఎన్నికల మ్యానిఫెస్టోలోని అంశానికి దిక్కులేదు.

**ఇక షేక్‌పేటలోని 327పైకి అనే సర్వే నెంబర్ రియల్ మాఫియా మాజా జాలం గురించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పూర్తిగా తెలుసు.**

ఆ స్థల వివాదం మీద పూర్తి అవగాహన వుంది. అదంతా ప్రభుత్వ భూమి అన్న సంగతి రేవంత్‌రెడ్డికి తెలియంది కాదు. రేవంత్ రెడ్డి కి ఈ భూ వివాదం తెరమీదకు వచ్చినప్పుడే వెళ్లి పర్యవేక్షించారు. ఆ భూమి వివరాలు తెలుసుకున్నారు. పూర్తి అవగాహనతోనే షేక్‌పేటలోని ఆ స్థలంలోనే మీడియా మిత్రులతో మాట్లాడారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ భూమి. దీనిని ఎవరు సొంతం చేసుకున్నా భవిష్యత్తులో ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. ముఖ్యంగా త్వరలోనే మా ప్రభుత్వం వస్తుంది. ఈ భూమిని రక్షిస్తుంది. అని సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. దీనిపై అప్పట్లో ఓ ఆంగ్ల దినపత్రికలో నిత్యం వార్తలు వచ్చేవి. వాటిపై రేవంత్ రెడ్డి అనేక సార్లు స్పందించడం కూడా జరిగింది. జూబ్లీహిల్స్, బంజార హిల్స్ ప్రజలకు ఒక్క కేబిఆర్ పార్కు తప్ప మరొకటి లేదు. ఇంత పెద్ద నగరంలో ఆ ఒక్క పార్కు ప్రజలకు సరిపోదు. షేక్ పేటలో వున్న ఈ 327 పైకి లోని 30 ఎకరాలు పార్కుగా మార్చుతామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటే ఆ పనులు చేపడతామన్నారు. అక్కడ జరుగుతున్న రియల్ వ్యాపారాన్ని నమ్మిమోసపోవద్దని ప్రజలను కోరారు. కాని అక్కడ వ్యాపారం ఆగలేదు. భూ ఆక్రమణలు ఆగలేదు. ఆఖరుకు 327 సర్వే నెంబర్‌లో భూమిని సొంతం చేసుకున్న వ్యాపారి అక్కడున్న స్మశాన వాటికను కూడా వదలకుండా కమ్మేస్తున్నాడు. సమాధులు కూడా తవ్వేసి, ప్లాట్లు చేస్తున్నాడు. నేటిధాత్రి వరుస కథనాలతో అక్కడ ఏర్పాటు చేసిన రేకులు తొలగించినట్లు చేసిన అదికారులు మమ అనిపించారు. కాని అక్కడ జరుగుతున్న తంతును ఆపలేదు. ఇప్పటికీ అక్కడ నిర్మాణాలు అడ్డుకోవడంలేదు. ఎక్కడిక్కడ అప్పార్టుమెంట్ల నిర్మాణం చకచకా సాగుతున్నాయి. కాని ప్రభుత్వం వినిపించుకున్నది లేదు. చూసింది లేదు. ఇప్పటి వరకు ఆ భూమి గురించి ఆరా తీసిందిలేదు. ఎన్నికల ముందు ఎన్నో మాటలు చెప్పిన రేవంత్‌రెడ్డికి తీరిక లేదు. అని స్థానిక ప్రజలు అంటున్నారు. బోనాల పండుగ మొదలైంది. ఇదే సర్వే నెంబర్‌లో అమ్మవారి గుడి వుంటుంది. అక్కడ పెద్దఎత్తున ఏటా బోనాల పండుగ జరుగుతుంది. అమ్మవారి జాతర కోసం ఇక్కడ వున్న భూమిని అంతా ఆక్రమించుకున్నారు. గుడి ముందు పార్కు అంటూ కొంత స్థలాన్ని వదిలేసి, అక్కడే భోనాల సమర్పణ చేసుకొమ్మంటున్నాడు. ఈ అన్యాయం రేవంత్‌రెడ్డికి అప్పుడు కనిపించింది. ఇప్పుడు కనిపించడం లేదా? అని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా దీనిపై దృష్టిపెడితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అన్న పేరు సార్థకమౌతుంది. లేకుంటే అందరూ తాను ముక్కలే అని జనం ముక్తాయించుకోవాల్సివస్తుంది. ఎందుకంటే పిర్జాది గూడలో పేదలు రూపాయి రూపాయి కూడబెట్టుకొని ఇండ్లు కట్టుకొని కొన్నేండ్లుగా జీవిస్తుంటే బుల్డోజర్లు వెళ్లాయి. ఆ పేదల ఇండ్లను నేల మట్టం చేశాయి. మరి చిత్రపురిలోకి బుల్డోజర్లు వెళ్లవా? సినీ పెద్దలు అక్రమంగా నిర్మాణం చేసుకున్న రో హౌస్‌లను కూల్చవా? 327 పైకి సర్వేనెంబర్‌లో అక్రమంగా వెలుస్తున్న అప్పార్లుమెంట్లను కూల్చరా? ప్రజా ప్రభుత్వమైన రేవంత్ సర్కారులో కూడా పేదలకు ఒక న్యాయం, పెద్దలకు ఒక న్యాయమా? అని అంటున్నారు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినదానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999